# ప్రమాదవశాత్తు కూలీల ఆటో బోల్తా.

**-10మంది మహిళ కులీలకు గాయాలు**

**-గాయాలైన మహిళలను108లో మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలింపు**

నిడమనూరు,మార్చి 01(ప్రజాజ్యోతి):ప్రమాదవశాత్తు కూలీల ఆటో బోల్తా పడి 10 మందికి గాయాలైయిన సంఘటన నిడమనూరు మండలంలోని వేంపాడు స్టేజి వద్ద శనివారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. త్రిపురారం మండలంలోని కంపసాగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కొమటిగూడెం గ్రామానికి చెందిన మహిళ కూలీలు పత్తి, మిరపకాయలు ఏరడానికి ప్రతి రోజు అటోలో హలియా, పెద్దవూర మండలాలకు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఆటో మండలంలోని వేంపాడు స్టేజి



10లో..




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నల్లగొండ

## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

ఆదివారం 2 మార్చి 2025 www.prajajyothinews.com పేజీలు :10




# పల్లెల్లో పారిశుద్ధ్యం ..

# పడకేసింది

- గ్రామాల్లో పేరుకపోతున్న చెత్తాచెదారం
- పంచాయతీల్లో అడుగడుగున సమస్యలు
- పట్టించుకునేవారు కరువు
- కార్యదర్శుల ప్రవర్తనతో విసిగిపోతున్న ప్రజలు
- ప్రత్యేక అధికారుల పాలనలో ఇబ్బందులు



తుంగతుర్తి, మార్చి 1, (ప్రజా జ్యోతి)సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో ప్రస్తుతం గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. ఒక్కో అధికారికి రెండు, మూడు గ్రామాల బాధ్యతలు ఉండడంతో పర్యవేక్షణ ఇబ్బందికరంగా మారింది.గ్రామాల్లో ఏమైనా సమస్యలున్నా చెప్పుదామంటే అధికారులు అందుబాటులో ఉండడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీల్లో సమస్యలపై ప్రజాజ్యోతి పరిశీలనతుంగతుర్తి మండలంలో ప్రత్యేకాధికారుల పాలనలో పారిశుధ్యం అధ్వానంగా తయారైంది. గ్రామాల్లో సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసినప్పటి నుంచి గ్రామాలను

3లో..

## కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ రాజేశ్వరి అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం

- విద్యార్థులు బాగా చదువుకోవాలని చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుంది
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ మార్చి 01(ప్రజాజ్యోతి ప్రతినిధి): నల్గొండ జిల్లా తిప్పర్తి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ రాజేశ్వరి అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ స్పెషల్ ఆఫీసర్ రాజేశ్వరికి షోకాజ్ నోటీసు జారీచేయాలని అధికారులను ఆదేశించడమే కాకుండా, నల్గొండ చేరుకున్న వెంటనే రాజేశ్వర్ కి షో కాజ్ నోటిస్ జారీ చేస్తూ సమగ్ర శిక్ష ప్రకారం స్పెషల్ ఆఫీసర్ పాఠశాలలో

10లో..

## ప్రెసిడెన్సీ,గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎక్సలెన్స్ అవార్డులు

వివరాలు4లో..



## తెలంగాణ రైతుల ఉసురు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగులుద్ది

**సూర్యపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి.**

పెన్ పహాడ్ మార్చి 01(ప్రజా జ్యోతి):పెన్ పహాడ్ మండల పరిధిలోని . గాజుల మల్కాపురం, చిన్న గారకుంట తండాల్లో

వివరాలు 9లో..



## ఉద్యోగాలు ఇప్పిస్తానని ఘరానా మోసం...

- 26 లక్షలతో పరార్ ..

వివరాలు12లో..

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ స్వపరిపాలన వేడుకలు



**యాదాద్రి భువనగిరి, మార్చి 01(ప్రజాజ్యోతి)** గుండాల మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ గుండాలలో స్వపరి పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజా ప్రతినిధుల ుగా ఒక్కరోజు తమ పాత్ర చక్కగా పోషించారు.సీఎంగా ఎండి బషీర్, ఎంపీగా అన్నెపర్తి చరణ్,ఎమ్మెల్యేగా కొడపర్తి మహేష్,కలెక్టర్ గా ఏ కరుణశ్రీ,, ఎండి ఆఫ్రీన్, డి ఈ ఓ గా ఎం ప్రవళిక, ఎంఈఓ గా ఈ తేజశ్రీ, ప్రధానోపాధ్యాయులు మేకల సాత్విక వ్యవహరించారు.అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు.ముగింపు సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ మాట్లాడుతూ విద్యార్థుల నైతిక విలువలు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అభ్యసించాలని విద్య ఒక్కటే మనల్ని ఉన్నత స్థానంలో నిలబెట్టగలదని పేర్కొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు జి బాలరాజు, జే .రామకృష్ణ, కే రవి, ఆర్ భాగ్యలక్ష్మి, కే ఉపేందర్ రావ్, ఎం కృష్ణయ్య, పి ఝాన్సీ రాణి, పి రాణి, ఎండి నిజాం, జి .శిరీష, వి కృష్ణవేణి, ఎం గంగాభవాని, ఐ కవిత, ఆర్ నర్సమ్మ, మరియు సి ఆర్ పి దేవన బోయిన లింగయ్య , మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ కు చేరిన ఇంటర్ ప్రశ్నాపత్రాలు



**నేరేడుచర్ల మార్చి 1(ప్రజా జ్యోతి)**నేరేడుచర్ల మండల పరిధిలోఈనెల ఐదు నుండి జరుగునున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు శనివారం నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ కు చేరాయి.కట్టుదిట్టమైన భద్రతతో ప్రశ్న పత్రాలు చేరాయని,వాటిని స్వాధీనం చేసుకొని స్ట్రాంగ్ రూములలో భద్రపరుస్తామని సిఐస్ వెంకటరమణ తెలిపారు.ఈ కార్యక్రమంలో రూట్ ఆఫీసర్ డి వో శ్రీనివాస్ రెడ్డి, ల్యాబ్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య, కానిస్టేబుల్ గుంజ వెంటేశ్వర్లు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ అఫ్ చిట్యాల ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకి ఎగ్జామ్స్ మెటీరియల్ పంపిణీ



**చిట్యాల మార్చి 01(ప్రజాజ్యోతి ప్రతినిధి):** లయన్స్ క్లబ్ అఫ్ చిట్యాల ఆధ్వర్యంలో క్లబ్ సెక్రటరీ రెగులగడ్డ నర్సింహా గౌడ్ ఆర్థిక సహకారం తో శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్నకాపర్తి లో పదవ తరగతి వార్షిక పరీక్షలకీ హాజరయ్యే విద్యార్థుల కీ ఎగ్జామ్ ప్యాడ్, జ్యామెట్రి బాక్స్, పెన్స్, పెన్సిల్స్ ఇతర స్టేషనరీ ఐటమ్స్ అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులు మంచి రిజల్ట్స్ తెచ్చుకొని ఉపాధ్యాయులకి తల్లి తండ్రులకీ మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ సైదా నాయక్ మాట్లాడుతూ విద్యార్థి విద్యార్థినీలు మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి తెచ్చి తమ లక్ష్యాన్ని నిరూపించుకోవాలని అన్నారు. ఉపాధ్యాయ బృందం నర్సింహా ని ఘనంగా సన్మానిస్తూ ధన్యవాదములు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో కోశాధికారి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు మాధవరెడ్డి, జాయింట్ సెక్రటరీ కరుణాకర్ గౌడ్, డైరెక్టర్ సైదులు గౌడ్ భాస్కర్ గౌడ్, నరేందర్ గౌడ్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ ఫౌండేషన్ సేవలు అమోఘం

**- లయన్స్ క్లబ్ ఆఫ్ చండూరు సేవా అధ్యక్షులు సంగు జానయ్య**

**ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే**



### గాంధీజీ ఫౌండేషన్ ఆశయం

**చండూరు మార్చి 1 (ప్రజాజ్యోతి):** చండూరులో రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 20 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు 2024 జనవరి ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం శనివారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు లయన్స్ క్లబ్ ఆఫ్ చండూరు సేవా ఆధ్వర్యంలో 15 వ నెల పంపిణీ చేయడం జరిగింది. ఈ నెల నుండి మరొక పది మందిని పెంచి మొత్తం 30 మందికి నిత్యావసర సరుకులను అందించారు. ఇట్టి కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా లయన్స్ క్లబ్ అఫ్ చండూరు సేవా అధ్యక్షులు లయన్ సంగు జానయ్య హాజరై, వారు మాట్లాడుతూ మనం జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగిన సమాజానికి ఏదో ఒక సేవ చేయాలనే కోరికతో, సేవే లక్ష్యంగా ముందుకెళ్తున్న డాక్టర్ కోడి శ్రీనివాసులు గాంధీజీ ఫౌండేషన్ ను ఏర్పాటు చేసి చేస్తున్న సేవలు అభినందనీయమని, స్ఫూర్తిదాయకమని తెలిపారు. మానవత్వానికి చేసే సేవ చాలా గొప్పదని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఫౌండేషన్ల సేవలు విస్తృతం కావాలని ఆకాంక్షించారు. 15 నెలలుగా ప్రతినెల 1వ తేదీన ఇంత మంది నిరుపేదలకు నిత్యావసర సరుకులు అందించడం అనేది అమోఘమైన విషయమని కొనియాడారు. గాంధీజీ ఫౌండేషన్ ఇంకా ఎక్కువ మందికి సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని, రాబోయే రోజుల్లో ఈ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవలు పేద ప్రజలకు అందాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు, లయన్ ఏను వెంకట్ రెడ్డి, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, ఋషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి తదితరులు పాల్గొన్నారు.



# మాదిగ అమరవీరుల త్యాగం తోనే వర్గీకరణ కల నెరవేరింది

**- ఎస్సీ వర్గీకరణకై అసువులు బాసిన అమరవీరులకు ఘన నివాళులు**

**- ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతా బాబు మాదిగ**



**కోదాడ టౌన్ ,మార్చి 1 (ప్రజా జ్యోతి):** మాదిగ అమరవీరుల త్యాగం ఫలితంగానే మాదిగల చిరకాల కోరిక అయిన వర్గీకరణ సాధ్యమైందని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతా బాబు మాదిగ అన్నారు. శనివారం మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని మాదిగ



వాడలో వర్గీకరణకై అసవులు బాసిన అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా వర్గీకరణ సాధనకై జరుగుతున్న పోరాటంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంతో ఎందరో మాదిగ ఉద్యమ వీరులను కోల్పోయామని మరణించిన అమరవీరులకు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వర్గీకరణ చేసి మాదిగల చిరకాల కోరికను నెరవేర్చిందని సాధించిన వర్గీకరణ మాదిగ అమరవీరులకు అంకితం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఏర్పుల చిన్ని మాదిగ, నియోజకవర్గ ఇన్చార్జ్ అబ్రహం మాదిగ, సీనియర్ నాయకులు కాంపాటి శ్రీను, గంధం యాదగిరి, గంధం పాండు, కాంపాటి పుల్లయ్య, మాతంగి శ్రీను, పంది వెంకటి, ఏర్పుల శ్రావణ్, పిడమర్తి బాబురావు, కందుకూరి నాగేశ్వరరావు, కాశయ్య, శ్రీను, చంటి, మనోజ్, గురునాథ్, అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మానవ హక్కుల (ఎన్ హెచ్ అర్ సి) జిల్లా కమిటీఎన్నిక



**అడ్డగూడూర్ మార్చి 01(ప్రజా జ్యోతి )** యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా మోత్కూరు మండలానికి చెందిన ముక్కెర్ల బిక్షపతి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా జిల్లా కేంద్రానికి చెందిన బొల్లెద్దు ప్రవీణ్, జిల్లా అధికార ప్రతినిధిగా అడ్డగూడూరు మండలానికి చెందిన మందుల శ్రీకాంత్, ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఉత్తర్వులు అందించినట్లు జిల్లా ఇన్చార్జ్ పెద్దిపాటి కర్ణాకర్ రెడ్డి తెలిపారు. భువనగిరి పట్టణంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య హాజరై మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ బలమైన లీగల్ ప్రొసీజర్ తో ప్రోటోకాల్ సిస్టంతో ముందుకు పోతూ అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం జాతీయ మానవ హక్కుల కమిటీ ( ఎన్ హెచ్ ఆర్ సి )ఎంతో కృషి చేస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా యాదాద్రి బోనగిరి జిల్లా అధ్యక్షులుగా ప్రధాన కార్యదర్శిగా జిల్లా అధికార ప్రతినిధిగా నియామకమైన బిక్షపతి, ప్రవీణ్, శ్రీకాంత్, లు మాట్లాడుతూ తమకు ఇచ్చిన పదవులను ఎంతో బాధ్యతతో నీతి నిజాయితీగా నిర్వహిస్తామని యాదాద్రి భువనగిరి జిల్లాలో సంస్థ బలోపేతం కోసం కృషి చేస్తామని అన్ని మండల కమిటీలను పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జింగిటి నరేష్ గ్రేటర్ వరంగల్ ప్రధాన కార్యదర్శి కోమండ్ల శ్రీనివాస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు నిస్సంపల్లి నగేష్,దేశి రెడ్డి వెంకట్ రెడ్డి ఎర్రబోయిన నరేష్ యాదవ్ తుమ్మేటి కొండల్ ముక్కిర్ల లక్ష్మణ్ ముక్కెర్ల సోమయ్య కుర్మేటి రాజు కుమార్ యాదాద్రి జిల్లాలోని పలువురు సామాజిక ఉద్యమకారులు పాల్గొన్నారు.

# పీస్ మీటింగ్ లో పాల్గొన్న అఖిలపక్ష పార్టీ ల మైనారిటీ నాయకులు

**భువనగిరి,మార్చ్1 (ప్రజాజ్యోతి)**రంజాన్ మాసం నేటి నుండి ప్రారంభం అవుతున్న సందర్భంగా భువనగిరి పట్టణ పోలీస్,స్టేషన్ లో పట్టణ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్, అధ్యక్షతన శాంతి సమావేశం నిర్వంచడం జరిగింది.ఈ శాంతి సమావేశం లో సబ్ ఇన్స్పెక్టర్ లు లక్ష్మీనారాయణ కుమార స్వామి అఖిల పక్ష పార్టీ ల మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నేటి నుండి ముస్లిం లకు అత్యంత పవిత్రమైన,రంజాన్ మాసం ప్రారంభం అవుతున్న తరుణం లో ప్రశాంతంగా ఉప వాస దీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు.మసీదుల వద్ద బందోబస్త్ ను కల్పిస్తామని అన్నారు.అదే విధంగా అనుకోని సంఘటన లు ఏవైనా,జరిగితే వెంటనే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని కోరారు.అలాగే అఖిల పక్ష పార్టీ ల నాయకులు మాట్లాడుతూ రంజాన్ సందర్భంగా పోలీస్ శాఖ అన్ని రకాలుగా సహాయ సహకా రాలు అందించాలని కోరారు. ఇఫ్తార్ ఉపవాస దీక్ష ల సమయం లో,వెహికల్ చెకింగ్ నుండి మినహాయింపు ఇవ్వాలని.విద్యుత్ నిరంతరాయం ఉండే విధంగా చూడాలని కోరారు.సాను కూలంగా స్పందించిన సీఐ ఎటువంటి ఆటంకాలు కలగకుండా రంజాన్ కు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తామని అన్నారు.ఈ శాంతి సమావేశం లో బి



ఆర్ ఎస్ పార్టీ మైనారిటీ నాయకులు ఎండీ నయీమ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ లయీక్ అహ్మద్,ఇక్బాల్ చౌదరీ,ఇబ్రహీం బియా బాని, ఎండీ అమీన్ మెమన్,బి ఆర్ ఎస్ పార్టీ భువనగిరి పట్టణ యువజన నాయకులు సయ్యద్ ఆమెర్,అమిర్ అలీ, ఖాజా ఖుతు బొద్దిన్,సిపిఐ నాయకులు ఇమ్రాన్,మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్ పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలే మార్గం

### రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్



**గరిడేపల్లి,మార్చి 01(ప్రజా జ్యోతి):** రైతాంగ సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలే మార్గమని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ అన్నారు.శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గానుగ బండ గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు సంఘం మహాసభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయటంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్య అని అన్నారు. ఢిల్లీ నడిబొడ్డున సంవత్సరాల తరబడి రైతులు పోరాటాలు చేసిన గిట్టుబాటు ధర ఇవ్వలేదన్నారు.స్వామి నాదన్ కమిషన్ సిఫార్సులను ఆమోదించి,అమలు చేయకపోగా కనీసం రైతులతో కానీ రైతు సంఘాలతో చర్చ జరపకపోవటం దురదృష్టకారన్నారు.అంబానీ, ఆదానీలకు వేల కోట్ల రూపాయలు సబ్సిడీలు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం అన్నం పెట్టే రైతుల పట్ల వివక్ష చూపడం దారుణమన్నారు. రైతుల సమస్యలు పరిష్కారం కావాలంటే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పై ఐక్య పోరాటం చేయాలన్నారు.అనంతరం గ్రామ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ మహాసభలో సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు,రైతు సంఘం నాయకులు మెండే వెంకటేశ్వర్లు,పోకల ఆంజనేయులు,షేక్ నబిసాహెబ్,గోధుమల అచ్చయ్య,ముండ్ల కోటయ్య,పోకల నర్సింహారావు,పంగ సైదయ్య,కీసర శేసమ్మ,నందిపాటి కాషాయ్య,పోకల సాంబయ్య,జానపటి శ్రీను,రెబ్బా పెంటయ్య,ఈదా నాగరాజు,%ూౌఖీ% మండల అధ్యక్ష కార్యదర్శులు,పంగ సైదులు,మెండే లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**విద్యార్థులు భవిష్యత్తులో మంచి స్థానాలలో ఉండాలి: ఎంఈఓ**

**అహ్లాదకర వాతావరణం లో విద్యార్థుల బోధన**

**అద్వితీయంగా విభిన్న పాత్రలలో విద్యార్థులు**







**చిట్యాల మార్చి 01(ప్రజాజ్యోతి ప్రతినిధి)** నల్గొండ జిల్లా, చిట్యాల మండలం, చిన్నకాపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నాడు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు రాజకీయ నాయకులుగా ఉపాధ్యాయులుగా పాత్రలను పోషించారు. సీఎం తేజ, జిల్లా కలెక్టర్ కృతి, డీఈవో నీలిమ, ఎంఈఓ భవాని, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా మామిడి అక్షిత, గ్రామ సర్పంచ్ అక్షిత ఉపాధ్యాయులుగా బోధన బాధ్యతలు విద్యార్థులు చక్కగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయ ులు పానుగోటి సైధా నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు స్వయంగా ఉపాధ్యాయులుగా మారి బోధన చేయడం వల్ల ఎలాంటి అనుభూతి వస్తుందో ఎలాంటి ఇబ్బందులు ఉంటాయా స్వయంగా విద్యార్థులు తెలుసుకున్నారు. భవిష్యత్తులో విద్యార్థులు ఈరోజు పోషించిన పాత్రల్లో నిజమవాలని మంచి స్థాయిలో ఉండాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా అద్భుతంగా బాధ్యతలు నిర్వహించిన మామిడి అక్షితను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం గీత, ఉపాధ్యాయులు భూపాల్ రెడ్డి, బాలయ్య,బాలకృష్ణ,మాధవి, చంద్రశేఖర్, గఫార్,శ్రీలత,నవ్య, సుస్మిత పాలుగోన్నారు.

**ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం**

చిన్నకాపర్తి ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విధి నిర్వహణలో పాల్పంచుకున్నారు ప్రధానోపాధ్యాయురాలుగా భాగం సాత్విక,జిల్లా కలెక్టర్ భాగం శ్రీకృతి,డిఇఓగా పాకల చైతన్య, ఎంఈఓ తిరుమలదాస్ జ్ఞానేశ్వర్, విద్యార్థులు తమ బాధ్యతలు అద్వితీయంగా నిర్వహించారు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి ఎం ధనలక్ష్మి బహుమతులు అందజేశారు.

**- పెద్ద కాపర్తిలో స్వపరిపాలన దినోత్సవం**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దకాపర్తి నందు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు విద్యార్థులు ఉపాధ్యాయులు, రాజకీయ నాయకులు పాత్రలను చక్కగా పోషించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లుకెందర్ రెడ్డి, ఉపాధ్యాయులు రాధా, యశోదర, కైలాష్, లచ్చిరెడ్డి, యాదగిరిరెడ్డి, రవీందర్, విజయలక్ష్మి, బ్రహ్మయ్యా, యుగేందర్ రెడ్డి,శ్రీనివాస్, సంతోష, వెంకటేష్, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### జనయేత్రి వ్యవస్థాపక అధ్యక్షుడు మున్నీర్ అహ్మద్ షరీఫ్



**మిర్యాలగూడ, మార్చి 01,( ప్రజాజ్యోతి ):**సేవా దృక్పథంతో ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మునీర్ అహ్మద్ షరీఫ్ అన్నారు.ప్రతి నెల మొదటి తారీకు మిర్యాలగూడ పట్టణ మరియు పరిసర ప్రాంతాలలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరంలో భాగంగా శనివారం సీతారామపురంలో మాజీ కౌన్సిలర్ మల్గం రమేష్ సహకారంతో వైద్య శిభిరం నిర్వహించచడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతు జనయేత్రి ఫౌండేషన్ ద్వారా వైద్య శిబిరాలు నిర్వహించచడమే కాకుండా అనేక సేవాకార్యక్రమాలు నిర్వహించచడం అభినందనీయమన్నారు . వార్డు పెద్దలు సిరాజ్, కాంతా చారి , సంతోష్ , అహ్మద్ సాహబ్ , వెంకటేష్ , గోపాలకృష్ణ , పరమేశ్వరి,రఫత్, శ్రీనివాస్ , మణి, లక్ష్మణ్, శ్రీనివాస్,ఫ్రెండ్స్ మెడికల్ హాల్ నిర్వాహకులు రషీద్ ఉచితంగా మందులుఅందచేశారు.రూహీన , సైదమ్మ, రుబీనా ,లక్ష్మి ప్రసన్న ,రాజేశ్వరి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మీనాక్షి నటరాజన్ వ్యాఖ్యలపై హర్షం వ్యక్తం

### - జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్



**చిట్యాల మార్చి 01(ప్రజాజ్యోతి ప్రతినిధి):** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ఇచ్చిన దిశా నిర్దేశం మాలో కొత్త ఉత్తేజాన్ని నింపింది అని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ అన్నారు. నిన్న గాంధీభవన్లో జరిగిన సమావేశం గురించి ఆయన శనివారం నాడు విలేకరులతో మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో గాంధీభవన్లో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కార్యకర్తలు లేకుంటే పార్టీ మనుగడ లేదని పార్టీ కోసం కష్టపడిన పార్టీ జెండాను భుజాలపై మోసిన కార్యకర్తల తగిన న్యాయం జరగాలని గడిచిన పది సంవత్సరాలు పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వంపై పోరాడిన ప్రతి కార్యకర్తకు తగిన ప్రాధాన్యత దక్కాలని నామినేటెడ్ పదవులు ఇవ్వాలని 40 సంవత్సరాలుగా పార్టీ కోసం పనిచేస్తున్న మాలాంటి వారిలో మీనాక్షి నటరాజన్ చేసిన వ్యాఖ్యలు మాలో ఎంతో ఉతేజాన్ని ఇచ్చిందని అన్నారు. పార్టీ కోసం నిరంతరం కుటుంబాన్ని వ్యక్తిగత జీవనాన్ని వదులుకొని పనిచేస్తున్న పార్టీ నాయకులకు తగిన గుర్తింపు ఇవ్వాలని అన్నారు పార్టీ కోసం కష్టపడే కార్యకర్త గురించి ఆలోచించి మాలో కొత్త ఉత్సాహాన్ని నింపిన ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ సీఎం రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం



**చిట్యాల మార్చి 01(ప్రజాజ్యోతి ప్రతినిధి)** రైతాంగ సమస్యల పై రాజీలేని పోరాటాలు చేస్తున్న తెలంగాణ రైతు సంఘంలో రైతులు సభ్యులుగా చేరాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంతల చంద్రారెడ్డి అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో శనివారం నాడు రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం చేసి మాట్లాడారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించటం లో పాలక ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు అరూరి శ్రీను, రైతు సంఘం మండల నాయకులు నెలికంటి నర్సింహా, పంది నరేష్,అరూరి శంభయ్య వివిధ ప్రజా సంఘాల నాయకులు సుర్కంటి మోహన్ రెడ్డి, యాదిరెడ్డి, లింగారెడ్డి, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**గరిడేపల్లి,మార్చి 01(ప్రజా జ్యోతి):** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అబ్బిరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది. డిఇఓగా రేయాన్ పాల్, ఎంఈఓగా అఖిల్, హెడ్మాస్టర్ గా లేఖన్,తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించారు. పిల్లలు భవిష్యత్తులో మంచిగా చదువుకొని ఉన్నత స్థానాల్లో ఉండాలని ప్రధానోపాధ్యాయులు అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.సైదిరెడ్డి,ఉపాధ్యాయులు బి.శ్రీనివాస్,రవీందర్ పాల్గొన్నారు.

# మాదిగ అమరులలకు ఘనంగా నివాళులు

## వలిగొండ ఎమ్మార్పీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో



**వలిగొండ,మార్చి 01(ప్రజాజ్యోతి ):** మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం అమరులైన అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.మండల ఇన్చార్జి దుబ్బ దానయ్య మాదిగ మాట్లాడుతూ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో జాతి కోసం వర్గీకరణ లక్ష్యం కోసం ప్రాణాలు అర్పించినటువంటి అమరులను ప్రతి సంవత్సరం మార్చి ఒకటో తారీకున అమరులైన అమరులను గుర్తు చేసుకుంటూ భావి తరాలు కూడా స్మరించుకోవాలని వారు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పల్లెర్ల రామచందర్ మాదిగ,బేడ బుడగ జంగాల జిల్లా అధ్యక్షుడు ఎదురుగట్ల యాదగిరి,బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి,ఎం, ఎస్,పి మండల అధ్యక్షుడు కందుల అంజయ్య మాదిగ,పల్లెర్ల సహదేవ్ మాదిగ,పోలెపాక శంకర్ మాదిగ,టైలర్ మల్లేష్ మాదిగ,గోల్ల గణేష్ మాదిగ,పల్లెర్ల ఉపేందర్ మాదిగ,బూడిద నరసింహ మాదిగ,ఎడవెల్లి అనిల్ మాదిగ,కందుల యాదయ్య మాదిగ,దేశపాక మల్లేశం మాదిగ,మొగిలిపాక నరసింహ మాదిగ,వేముల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న సస్పెండ్ ని వ్యతిరేకిస్తున్నాం

- బీసీల వ్యతిరేకిగా కాంగ్రెస్ పార్టీ
- బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్



**మిర్యాలగూడ, మార్చి 01,( ప్రజాజ్యోతి ):** కాంగ్రెస్ పార్టీ తీన్మార్ మల్లన్న పై సస్పెన్షన్ వేటు వేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూన్నా మన్నారు బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్. శనివారం స్థానిక బీసీ భవన్లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న బీసీలు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని బీసీలను చైతన్యం చేస్తూ ముందుకు సాగుతున్న బహుజన యుద్ధనౌక తీన్మార్ మల్లన్న పై కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేయడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ రాష్ట్రంలో బీసీలను ఒక్కటిగా చేస్తున్నందుకు కొన్ని వర్గాలు తీన్మార్ మల్లన్న పై కక్షగట్టి సస్పెండ్ చేశారని ఆయన అన్నారు. గతంలో అదే పార్టీలో ఉన్నటువంటి అగ్రవర్ణాలు ఆ పార్టీ పీసీసీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై నామమాత్రపు చర్యలు కూడా తీసుకొలేదని, తీన్మార్ మల్లన్న పై వేటు యావత్ బీసీలపై వేటే అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీ వ్యతిరేక పార్టీగా చరిత్రలో నిలిచిపోయిందని, అధికారంలోకి రాకముం దు బీసీలపై తల్లి ప్రేమ చూపించి, అధికారం వచ్చిన తర్వాత బీసీల గురించి బీసీలు అభివృద్ధి గురించి మాట్లాడే వ్యక్తులపై వేటు వేస్తున్నారన్నారు. బీసీలు అధికారం చలాయించేలా ఉద్యమాలు చేయక తప్పదని ఉద్యమదిశగా సాగుతూ బీసీలలో చైతన్యం నింపుతూ ముందుకు సాగుతున్న తీన్మార్ మల్లన్న పై సస్పెండ్ చేయడానికి బీసీలందరం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. త్వరలోనే రాష్ట్రంలో బీసీల ఉద్యమం తీవ్రస్థాయికి వెళు తుందని అన్ని రాజకీయ పార్టీలు బీసీల దగ్గరికి రావాల్సిందేనని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రేవల్లి గంగాధర్, ఉపేందర్, జయరాజ్, సిద్ధం రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ బహిష్కరించడాన్ని ఖండించిన బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్

**నల్గొండ మార్చి 01(ప్రజాజ్యోతి ప్రతినిధి):** బడుగు బలహీన వర్గాలకు జరుగుతున్న అన్యాయాలపై ముందుకొచ్చి తన గళమెత్తి పోరాడుతున్న కారణంగా బడుగు బలహీన వర్గాల ముద్దుబిడ్డ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించడాన్ని బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా కట్టెకోలు దీపేందర్ మాట్లాడుతూ తీన్మార్ మల్లన్నను పార్టీ నుండి బహిష్కరించడమంటే అంటే యావత్ బీసీలను పార్టీ నుండి బహిష్కరించడమేనన్నారు. కాంగ్రెస్ పార్టీలో అగ్రకులాలకో న్యాయం బీసీ ఎస్సీ ఎస్టీలకో న్యాయమా అని ప్రశ్నించారు. మొదటినుండి పార్టీ కోసం అహర్నిశలు తన మాన ప్రాణాలను పణంగా పెట్టి ఎన్నో కేసులను సైతం లెక్కచేయకుండా ఆనాటి ప్రభుత్వానికి ఎదురొడ్డి పోరాడి నాటి ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడానికి నిరంతరం అహర్నిశలు శ్రమించిన వ్యక్తి మల్లన్న ఆని తెలిపారు. అలాంటి వ్యక్తి బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడుతుంటే సహించలేని అగ్రకుల పార్టీ పెద్దలు ఈరోజు పార్టీ నుండి గెంటేయడం దుర్మార్గమైన చర్యన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ మొన్నటి వరకు పార్టీని



ప్రభుత్వాన్ని విమర్శించిన అగ్రకుల నాయకులపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా కేవలం మల్లన్న పై చర్యలు తీసుకోవడం అంటే బీసీలపై కాంగ్రెస్ పెద్దలకు ఉన్న సవతి తల్లి ప్రేమ ఏందో తేటతెల్లమైందన్నారు. రానున్న రోజుల్లో యావత్ బీసీ ప్రజానీకం కాంగ్రెస్ పార్టీకి సరైన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలిజాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, ఉపాధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# లాభాపేక్ష తో కాక... సేవా భావం తో వైద్యం అందించి ఆదరణ పొందాలి....!

## - డాక్టర్ అంజిరెడ్డి రివర్ హాస్పిటల్ ప్రారంభోత్సవం లో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, మార్చి 01,( ప్రజాజ్యోతి ):** లాభపేక్షతో కాక సేవ భావంతో వైద్య సేవలు అందించి ప్రజల ఆదరణ పొందాలన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). శనివారం మిర్యాలగూడ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ అంజిరెడ్డి రివర్ హాస్పిటల్ ను డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిష్ణాతులు అనుభవజ్ఞులైన డాక్టర్లు కలిగిన రివర్ ఆస్పత్రిలో అధునాతన వైద్యాన్ని సరసమైన ధరలకు సామాన్యులకు అందించాలని కోరారు. 1978 నుండి పల్నాడు ప్రాంతంలో ఎంతో అనుభవం కలిగిన డాక్టర్ గా, పేదల డాక్టర్ గా పేరు పొందిన డాక్టర్ అంజిరెడ్డి ఈ ప్రాంతంలో హాస్పటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమ న్నారు. గతంలో ఆస్పత్రుల్లో జరిగిన చేదు అనుభవాలను పునరావృతం కాకుండా, మెరుగైన వైద్యాన్ని పేదలకు అందజేయాలని కోరారు. అనంతరం ఆస్పత్రి యాజమాన్యం పలువురు డాక్టర్లు మాట్లాడుతూ అనుభవమైన వైద్యులు ఉన్న తమ ఆసుపత్రులు ముఖ్యంగా గుండె, గ్యాస్ట్రోఎంటరాలజీ, మెదడుకు సంబంధించిన శాస్త్ర చికిత్సలు అధునాతన పద్ధతుల్లో జరుపబడతాయి అన్నారు. మోకాళ్ళ జాయింట్ రీప్లేస్మెంట్ సేవలు, పుట్టుకతోనే చెవుడు మూగవారికి ప్రత్యేక వైద్యం అందజేయబడు తుందన్నారు.మరో 15 రోజుల్లోగా ఆరోగ్యశ్రీ సేవలు కూడా తమ ఆసుపత్రిలో అందుబాటులోకి వస్తాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రైవేట్ ఉద్యోగులకు ఈఎస్ఐ వైద్య సేవలు అందించబడ తాయ న్నారు. ఇప్పటికే



ఆంధ్రలో పలు ప్రాంతాలలో ఆసుపత్రులు, నర్సింగ్ ఫార్మసీ వైద్య కళాశాలలు ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహిస్తుండటమే తమ పనితనానికి గీటురాయిగా చెప్పారు. అధునాతన వైద్యం కోసం హైదరాబాద్ గుంటూరు వంటి పట్టణాలకు వెళ్లి వ్యయ భారం పడకుండా మిర్యాలగూడలోనే అన్ని సేవలు అందించేందుకు తమ ఆసుపత్రి లో వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రజలు తమ సేవలనువినియోగించుకోవాలని కోరారు.మాజీ ఎమ్మెల్యే లు నల్లమోతు భాస్కరరావు, జూలకంటి రంగారెడ్డి లు హాజరై అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వ్యవస్థాపకులు డాక్టర్ లోకి రెడ్డి అంజిరెడ్డి, చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ సుష్మ, సీనియర్ మేనేజర్ శ్రావణ్ కుమార్, పరిటాల సత్య,విజయ్, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ సతీష్, ఉపాధ్యక్షుడు డాక్టర్ కిషోర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, పలువురు ఆర్ఎంపీ వైద్యులు, పాల్గొన్నారు.

# ఘనంగా మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం



**తుంగతుర్తి, మార్చ్ 1,(ప్రజా జ్యోతి):** మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని శనివారం మండల కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ మేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం వద్ద అమరవీరులకు ఫ్లెక్సీకి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం ఖాసీం మాట్లాడుతూ.. 30 సంవత్సరాల ఉద్యమ పోరాటంలో ఏబిసిడి వర్గీకరణ కోసం అనేక పోరాటాలలో పాల్గొని అమరులైన మాదిగ అమరవీరుల త్యాగం.. మరువలేనిదని అన్నారు. తుంగతుర్తి మండల ఇన్చార్జి కొండగడుపుల శ్రీనివాస్ మాట్లాడుతూ... మాదిగ అమరవీరుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకొని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో మిట్టగడుపుల పురుషోత్తం, బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, మాదిగ ఉద్యోగుల సమైక్య జిల్లా అధికార ప్రతినిధి, మల్లెపాక రవీందర్, మండల నాయకులు ఇరుగు సురేష్,బొంకూరు నవీన్, గడ్డం సోమేశ్వర్, పుల్లూరి అంబేద్కర్, మల్లెపాక శంబయ్య, చింతకుంట్ల సుందర్, మరికంటి భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చెవిటి వెంకన్నకు ఎమ్మెల్సీ ఇవ్వాలి

**నాగారం మార్చి 01ప్రజా జ్యోతి.** సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ కి బీసీ కోట కింద ఎమ్మెల్సీ ఇవ్వాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు కన్యబోయిన అంజయ్య పత్రిక ప్రకటనలో తెలిపారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతూ ప్రజాసేవ ధ్యేయంగా పని చేస్తూ పార్టీ అభివృద్ధికి నిరంతరం సైనికుడిలా శ్రమిస్తున్న వెంకన్నకి ఎమ్మెల్సీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ జనాభా దామాషా ప్రకారం ఎమ్మెల్సీలలో బీసీ కోట కేటాయించాలని కోరారు. ఎమ్మెల్సీ కేటాయించిన ప్పుడే ఆయన పార్టీలో చేసిన కృషికి పార్టీలో తగిన ప్రతిఫలం దక్కినట్లు అవుతుందని ఆయన అన్నారు.



# ప్రెసిడెన్సీ,గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎక్సలెన్స్ అవార్డులు

**- ముఖ్య అతిధులు గా పాల్గొన్న**
**- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**
**- గ్రంధాలయం చైర్మన్ అవేస్ చిస్తీ**







**భువనగిరి,మార్చ్ 1 (ప్రజాజ్యోతి)** భువనగిరి పట్టణం లోని ఏ కే ప్యాలెస్ లో ప్రెజెన్సీ విద్యా ర్థులకు ఎక్సెన్స్ అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించడం జరిగింది.ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ప్రెసిడెన్సీ పాఠశాల లో చదువుతున్న 5వ తరగతి విద్యార్థిని హుమేర ఫాతిమా మొహమ్మద్ అనస్,ఫస్ట్ కాల్స్ విద్యార్థి మరియు బచ్పన్ పాఠశాల 3వ తరగతి విద్యార్థిని కాఏరా నాజ్ బెస్ట్ స్టూడెంట్స్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్నారు.ఈ విద్యాసంస్థల చైర్మన్,తీగల జయలక్ష్మి మాట్లాడుతూ నాణ్యమైన విద్యకు ప్రెసిడెన్సీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ నిదర్శనం. చైర్, పర్సన్ జయలక్ష్మి అభిరుచి మరియు గ్రామీణ ప్రాంతాల సాధికారికత ప్రెసిడెన్సి,గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అవార్డ్స్ ఎక్సెన్స్ వేడుకను జరుపు కుంది.మారుమూల గ్రామాలలో,ఉన్న పిల్లలకు కార్పొరేట్ విద్యను అందించ డమే తమ ధ్యేయమని అన్నారు.యాదాద్రి భువనగిరి మార్చి, 1-2025 విద్యలో అత్యుత్తమ ప్రతిభ చూపే ప్రెసిడెన్సి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ తమ విద్యార్థులు,మరియు, అధ్యాపకులు విజయోత్స వాలను,పురస్క రించుకొని అవార్డు ఎక్సలెన్స్ వేడుకను ఘనంగా నిర్వహించింది. వేలాదిమంది తల్లిదండ్రులు మరియు విద్యార్థులు హాజరైన,ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం నాణ్యమైన విద్య ద్వారా గ్రామీణ ప్రాంతాలను సాధికారిక,చేయడంలో పాఠశాల,యొక్కముఖ్య తిరుగులేని నిబంధన ప్రదర్శించిందని ఆమె అన్నారు.అదే విధంగా విద్యారంగం పట్ల మక్కువ,గల విద్యావేత్త చైర్మన్ తీగల జయలక్ష్మి దర్శిని కథతో, కూడిన నాయకత్వంలో ప్రెసిడెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ జిల్లా విద్యా రంగాన్ని చాలా మెరుగుపరిచిందని అత్యున్న తమైన,సౌకర్యాలు,అనుభవం కలిగిన అధ్యాపకుల ద్వారా పాఠశాల,గ్రామీణ మరియు పట్టణ,విద్య మధ్యఅంతరాన్ని తగ్గించింది.ఈ వేడుకలకు ముఖ్య,అతిథిగా ఎమ్మెల్యే కుంభం,అనిల్ కుమార్ రెడ్డి అతిధులుగా,విద్యావేత్త అంజలి గుప్తా డిఇఓ సత్య నారాయణ,విశిష్టఅతిథులుగా తెలంగాణ రాష్ట్ర తెలంగాణ అధ్యక్షులు మధుసూదన్ మండల,విద్యాశాఖ అధికారి నాగవర్ధన్ రెడ్డి,పాల్గొన్నారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా పాల్గొన్న భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాట్లాడుతూ చదువులో ఎక్కడ ఏకాగ్రత నిబద్ధత అంకితభావానికి ప్రాధాన్య తనిస్తూ,విద్యార్థు లను ఎదగడానికి ఇతరులకు సహాయం,చేసేలా ప్రోత్స హించారని ప్రెసిడెన్సీ పాఠశాల యాజమాన్యనికి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు నేటి బాలలే రేపటి పౌరులుగా బాగ చదివి ఉన్నత స్థానం లో స్థిర పడాలని ఆకాంక్షించారు అదే విధంగా ప్రముఖ విద్యావేత్త బాలాజీ విజయా తలను అభినందించి,పాల్గొన్న వారిలో ఆత్మ విశ్వాసాన్ని, పెంచారు.ఈ అవార్డు ఎక్సలెన్సీ,శర్మనీలో ముఖ్యంగా,పిల్లలకు హాజరు పట్ల క్రమశిక్షణ స్పీడ్ మ్యాచ్ ఇడాక్,ప్రోగ్రాం అబాకస్ మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ లో ప్రతిభ పరచిన టువంటి విద్యార్థులకుఅవార్డ్స్ ఇచ్చినారు రంగోలి మాస్టర్ పోటీల్లో పాల్గొన్న తల్లి దండ్రులకు కూడా అవార్డులు పంపిణీ చేశారు.ప్రెసిడెన్సి గ్రూప్ ఆఫ్ స్కూల్స్లో జరిగిన స్పోర్ట్స్ లో ఏ హెచ్ పి ఎస్ ప్రధాన,షీల్డ్ గెలుచుకోవడంతో పాఠశాల యొక్క స్పోర్ట్స్ మీట్ ముగిసింది,ఆ తర్వాత ఐఐటి విద్యార్థులు రన్నర్ అప్ గా నిలిచారు.ఈ కార్యక్రమంలో నృత్యాలతో సహా విద్యార్థుల వినోదభరితమైన ప్రదర్శనలు , అందరినీ అలరిం చారు భవిష్యత్ తరాల మనస్సు లను రూపొందిం చడంలో కీలకపాత్రపోషించారు నాణ్యమైన,విద్యకు పాఠశాల యొక్క,నిబద్ధత కారణంగా ఈ ప్రాంతంలో అకాడమిక్ ఎక్సలెన్సు,కేంద్రంగా ప్రెసిడెన్సి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఖ్యాతి గడించింది విద్య ద్వారా గ్రామీణ,ప్రాంతాలకు సాధి కారత,కల్పించడం ద్వారా ప్రెసిడెన్సీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ జీవితాలను మార్చడమే కాకుండా దేశం యొక్క ఎదుగుదల,మరియు అభివృ ద్ధికి దోహదపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అకాడమిక్ డీన్ డాక్టర్ వెంకట్ అడ్మిన్ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి ప్రిన్సిపల్స్ మరియు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొని ఈ కార్య క్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో మీడియా పాత్ర ప్రాముఖ్యమైనది

**- మోతే మండల ప్రెస్ క్లబ్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో**
**- మండల అభివృద్ధి అధికారి ఆంజనేయులు,ఎస్సై యాదవేందర్ రెడ్డి**
**-జర్నలిస్టులు ఐక్యమత్యంగా ఉండి తమ హక్కులు సాధించుకోవాలి-టీఎస్ జేఏ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి**



**మోతె మార్చి 1( ప్రజా జ్యోతి ):** ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులుగా నడుస్తున్న మీడియా పాత్ర ఎంతో ప్రాముఖ్యమైనదని మోతే మండల అభివృద్ధి అధికారి ఆంజనేయులు ఎస్సై యాదవేందర్ రెడ్డి లు అన్నారు.శనివారం మోతే మండల ప్రెస్ క్లబ్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథు లుగా హాజరై మాట్లాడారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి మాట్లాడుతూ అహర్నిశలు ప్రజా సమస్యల కై కృషి చేస్తున్న జర్నలిస్టులు తమ సమస్యలు పరిష్కరించుకోవడంలో ఐక్యమత్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని యూనియన్లకు అతీతంగా అందరూ ఒక్కటిగా నడవాలని పిలుపునిచ్చారు. మోతే మండల జర్నలిస్టు ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసుకోవడం అదేవిధంగా అనతి కాలంలోనే క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేసుకోవడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగంపల్లి నాగబాబు.రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గటిగుండ్ల రాము రాష్ట్ర సహాయ కార్యదర్శి చిలకల చిరంజీవి మోతే మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఏర్పుల సాయికృష్ణ,ఉపాధ్యక్షుడు కోటి నాయక్,కోశాధికారి గురజాల వెంకన్న, పాల్గొన్నారు

# మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు

**అనంతగిరి మార్చి 01( ప్రజా జ్యోతి)** మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై పోక్సో కేసు నమోదైన ఘటన అనంతగిరి పోలీస్ స్టేషన్లో చోటు చేసుకుంది. పోలీసుల వివరాలు ప్రకారం మండల పరిధిలో గల ఒక గ్రామంలో మైనర్ బాలికను ఇబ్బందులకు గురి చేయడంతో బాధితురాలి అక్క ఫిర్యాదు మేరకు ఎస్సై నవీన్ కుమార్ కేసు నమోదు చేసుకుని అట్టి వ్యక్తిపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కరాటే పోటీల్లో పాల్గొన్ననడిగూడెం గురుకుల విద్యార్థులు .

**నడిగూడెం ,మార్చి 1 ,ప్రజా జ్యోతి:** మిర్యాలగూడలో మిల్లర్స్ అసోసియేషన్ బిల్డింగ్ లో శుక్రవారం నిర్వహించిన కరాటే పోటీలలో నడిగూడెం గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొని,కరాటే బెల్ట్ సర్టిఫికెట్స్ ను పొందారు. ప్రధానోత్సవ సభ కరాటేలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సినీ హీరో సుమన్ చేతుల మీదుగా సర్టిఫికెట్స్ స్వీకరించారు.పోటీలలో ప్రతిభ కనబరిచి సర్టిఫికెట్స్ పొందిన పాఠశాల విద్యార్థులను ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి శనివారం అభినందించారు...

# వర్గీకరణకై ప్రాణ త్యాగం చేసిన అమరుల త్యాగం వెలకట్టలేనిది...



**నడిగూడెం, మార్చి 1 ,ప్రజా జ్యోతి:** మాదిగ అమర వీరుల దినోత్సవ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నడిగూడెం మండల అధ్యక్షుడు సైదులు మాదిగ అధ్యక్షతన మాదిగ అమరవీరులకు నివాళులు అర్పించారు.అనంతరం మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమ పోరులో అసువులు బాసిన అమరవీరులు వారు ఉద్యమానికి అందించినటువంటి సేవను గుర్తు చేసుకున్నారు,వారి ప్రాణ త్యాగాల వల్ల ఆగస్టు ఒకటవ తారీఖున సుప్రీంకోర్టు తీర్పురావటం షమీ అత్తర్ ఏకసభ్య కమిషన్ రిపోర్ట్ ఇవ్వడం ఇచ్చిన రిపోర్టులో లోపాలు ఉండటం వలన ఫిబ్రవరి 10వ తారీఖున జరగవలసిన వర్గీకరణ వాయిదా వేసి మార్చి 10 తారీకు లోపాలు లేనటువంటి వర్గీకరణను ప్రవేశపెట్టాలని అప్పుడే ఎస్సీల్లో ఉండబడే అందరికీ సమన్యాయం జరుగుతుందని తెలిపారు. ఎంఎస్పి మండల పార్టీ అధ్యక్షులు మోషే, పి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు గురవయ్య, ఎంఎస్పి జిల్లా కన్వీనర్ నవీన్, అభిమన్యు, వివిధ గ్రామాల అధ్యక్షులు కృష్ణ, లక్ష్మీనారాయణ,నాయకులు వెంకన్న,ప్రవీణ్,ప్రమోద్, నాగరాజు,ఎంఎస్ఎఫ్ విద్యార్థులు పాల్గొన్నారు

# శ్రీ నవ భారత్ కళాశాల లో ఆధ్వర్యంలో ఉదయ్యోత్సవ 2కే 25కార్యక్రమం నిర్వహణ

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న కళాశాల చైర్మన్ డాక్టర్ సుకుమార్ రెడ్డి**





**భువనగిరి,మార్చ్ 1(ప్రజాజ్యోతి)** భువనగిరి పట్టనంలోని శ్రీ నవభారత్ డిగ్రీ పీ.జి కళాశాల లో ఉదయోత్సవ2కే 25 ప్రోగ్రామ్ ను,కళాశాల విద్యార్ధులు,ఏ ఆర్ గార్డెన్స్ లొ ఘనంగా,నిర్వహిచడం జరిగింది.ఇందులో భాగంగా సీనియర్ విద్యార్దులు, జూనియర్స్ కు తమ కళాశాల యొక్క గొప్పతనాన్ని చరిత్రను వివరిస్తూ,స్వాగతంపలికారు, అలాగే జూనియర్ విద్యార్దులు సీనియర్స్ కు వీడుకోలు పలికారు.ఈ కార్యక్రమానికి ముఖ్య,అథితిదులుగా కళాశాల చైర్మెన్ డా,వి సుకుమార్ రెడ్డి హాజరై మెరిట్ మార్కులతో పాటుగా నాలెడ్జి, కూడా ఉన్నట్లైతే ఏదైనా సాధించగలరని విద్యార్థులకు తెలియజేశారు.మరియు కళాశాల కరస్పాం డెం ట్ఎం,సుభాష్ రెడ్డి విద్యారులు భవిష్యత్ లొ గొప్ప స్థాయి కి చేరాలంటే కష్టం తొ కాకుండా ఇష్టం తొ చదివితే ఉన్నత స్థాయికి వెళ్లి తల్లిదండ్రులకు పేరు ప్రతిష్ట లను సంపాదించి పెట్టగలరని తెలియజేశారు.అలాగే డైరెక్టర్ పి,నరసింహ రెడ్డి, మాట్లాడుతూ యువత ప్రయత్నిస్తే సాధించనిది అనేది ఉండదని గుర్తు చేశారు.ఈ కార్యక్ర మానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ,యువత ఒక లక్ష్యాన్ని ఎన్నుకొని ఆ మార్గంలో శ్రమిస్తే జీవితంలో, గొప్ప వ్యక్తులుగా స్తిరపడి వారి తల్లిదండ్రులకు మరియు కళాశాలకు మంచి పేరు, ప్రతిష్టలు తీసుకరగలరని విద్యార్దులకు తెలియజేశారు. తదనంతరం విద్యార్థులు ఆట పాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో చాల,గొప్ప గా అలరించారు .ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎల్లేష్,అకాడమిక్ కోఆర్డినేట ర్ రమేష్, అధ్యాపకులు పద్మ, శ్రీధర్ స్వామి,భరద్వాజ్, సంతోష్ వెంకన్న,సాత్విక, స్పందన భావిక,ధరణి,క్రాంతి శ్రీకాంత్ శ్రవణ్,సునీల్,రఫీ ప్రసన్న, మౌనిక,వెం కటేశ్, ఆంబిక, పరిపూర్ణ,పూల్ చంద్ నరేందర్,బాలకృష్ణ,ప్రశాంత్ కల్పన తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ వీరులు మాదిగలు

- ఘనంగా మాదిగ అమరవీరుల దినోత్సవం
- యాదాద్రి జిల్లా ఎంఆర్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి



**చౌటుప్పల్, మార్చి 1 ( ప్రజా జ్యోతి )**ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో మాదిగల పాత్ర మరువలేనిదని యాదాద్రి జల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి అన్నారు.శనివారం చౌటుప్పల్లో ఎంఆర్పిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాదాద్రి జిల్లా % ప్రధాన కార్యదర్శి బోయలింగస్వామి హాజరైనారు. మాదిగ దండోరా ఉద్యమం కోసం ప్రాణాలు త్యాగం చేసిన అమరవీరుల చిత్రపటాలకు పలువురు ఎంఆర్పిఎస్ నాయకులతో కలిసి నివాళులర్పించి ఆయన మాట్లాడుతూ. .ప్రభుత్వంమాదిగ దండోరా ఉద్యమం కోసం ప్రాణాలర్పించిన ఉద్యమకారుల కుటుంబాలకు రూ.50 లక్షల నష్టపరిహారం అందించి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ అంబేద్కర్ ట్రస్ట్ చైర్మన్ బోయ రామచంద్రం, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బొడ్డు శ్రావణ్ కుమార్,మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర నాయకులు ఉదరి వెంకటేష్ మహాజన్, తంగడిపల్లి గ్రామ మాజీ ఎంపిటిసి సభ్యులు గ్యారే కిష్టయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఉదరి నర్సింహ్మా, ఎమ్మార్పీఎస్ చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు ఎర్ర శంకర్, మాదిగ జర్నలిస్టు ఫోరం చౌటుప్పల్ మండల అధ్యక్షులు, ఆరుట్ల లింగస్వామి, ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి బొడ్డు గణేష్, తాళసింగారం ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సుక్క కృష్ణ, ఎమ్మార్పీఎస్ నాయకులు రుద్రాల యాదగిరి, బోయ సృజన్ లు పాల్గొన్నారు.

## క్రీడలతో యువతలో ఉత్తేజం...



**హాలియా,మార్చి1(ప్రజా జ్యోతి)** క్రీడలతో యువతలో నూతన ఉత్తేజం కలుగుతుందని స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ స్వయంభు సోమేశ్వర స్వామి దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించిన జిల్లా స్థాయి గ్రామీణ కబడ్డీ క్రీడా పోటీలు శుక్రవారం రాత్రి ముగిశాయి.కబడ్డీలో ప్రథమ స్థానం తుంగతుర్తి,ద్వితీయ స్థానం అనుముల,తృతీయ స్థానం ఆలగడప జట్లు లు కైవసం చేసుకున్నాయి.బహుమతి ప్రధానోతవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి హాజరై క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు.బహుమతి ప్రధానోత్సవం చేశారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో శారీరక దేహ దారుఢ్యం తో పాటు స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని తెలిపారు. క్రీడలలో గెలుపు ఓటముల సహజమని ఆటలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాల్ సాని చంద్రశేఖర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,దేవాలయ కమిటీ చైర్మన్ రిక్కల కొండారెడ్డి,సీఐ ఆర్కె పల్లి ఆంజనేయులు,చెరుపల్లి ముత్యాలు,పిఈటి ఎడవల్లి రాంబాబు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**చౌటుప్పల్ మార్చి 1 ( ప్రజా జ్యోతి )** : పంతంగి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా చక్కటి పాఠశాలను బోధించారు.విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాటలు చెప్పటంతోపాటు సీఎం,ఎమ్మెల్యే, ఎంఆర్ఓగా, ఎంపీడీఓ,ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులుగా పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టకుంది.ఈ కార్యక్రమం పాఠశాల ఉపాధ్యాయులు ఐ. శ్రీనివాస్,డి.మంజుశ్రీ,కే. సరిత,వాలంటీర్లు స్వప్న, దీపిక, మమత పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఏలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్, వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి









**నల్గొండ మార్చి 01(ప్రజాజ్యోతి ప్రతినిధి):** వరంగల్- ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు లో ఏలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి ఆదేశించారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న ఆర్జాలభావి వేర్ హౌసింగ్ గోదాములో ఏర్పాటుచేసిన ఓట్ల లెక్కింపు కేంద్రంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు నియమించిన అధికారులు, సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఓట్ల లెక్కింపు కు నియమించిన సిబ్బంది కౌంటింగ్ ప్రారంభమైనప్పటి నుండి చివరి వరకు పూర్తి అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా ఫామ్- 16 సరిపోల్చుకోవటం, బ్యాలెట్ బాక్స్ లను అభ్యర్థులు, వారి ఏజెంట్ల ఎదురుగా సీలు తీయడం, సంబంధిత ఫారాలలో సంతకం చేయడం వంటి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఓట్లు చెల్లని ఓట్లు విషయంలో సందేహాలు వచ్చినట్లయితే ఏ ఆర్ ఓ లేదా రిటర్నింగ్ ఆఫీసర్ టేబుల్ దగ్గర నివృత్తి చేసుకోవాలని, అలాగే మొదటి ప్రాధాన్యత ఓటు విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. జాయింట్ కలెక్టర్ ,వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్, ఏఆర్ఓ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ కౌంటింగ్ ప్రారంభమైనది మొదలు కౌంటింగ్ పూర్తయ్యే వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆయా సిబ్బంది నిర్వహించాల్సిన విధులపై కులంకషంగా తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇన్చార్జి డిఆర్ఓ అశోక్ రెడ్డి, ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, స్ట్రాంగ్ రూమ్ ఇన్చార్జులు, రో ఆఫీసర్లు, అసిస్టెంట్ రో ఆఫీసర్లు, డ్రం ఇన్చార్జులు, పీజియన్ హెూల్ ఇన్చార్జిలు, రిపోర్టింగ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా బెస్ట్ ఎక్స లెన్స్ స్టూడెంట్ అవార్డు అందుకున్న ఉమేమ ఫాతిమా



**భువనగిరి,మార్చ్ 1(ప్రజాజ్యోతి)**ప్రెసిడెన్సి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో స్టూడెంట్ ఎక్సలెన్స్,అవార్డు ఫంక్షన్ ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి, ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి విచ్చేసి విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. అదే విధంగా ప్రెసిడెన్సీ పాఠశాల 9వ తరగతి విద్యార్థిని ఉమైమా,ఫాతిమా కు బెస్ట్ స్టూడెంట్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు ను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందుకోవడం జరిగింది.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాల,ద్వారా ప్రోత్సహించి,వారి భవిష్య త్తును తీర్చిదిద్దాలని కోరడం జరిగింది.అలాగే ప్రెసిడెన్సీ గ్రూప్ సంస్థ చైర్ప ర్సన్ విజయలక్ష్మి మేడం మహిపాల్ రెడ్డి బాలాజీ పాల్గొని, విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్య క్రమంలో జిల్లా గ్రంథాలయ,సంస్థ చైర్మన్ ఎండి అవేస్ చిస్తీ పిసిసి ప్రధాన కార్యదర్శి,ప్రమోద్ కుమార్ పట్టణ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు కూర వెంకటేష్ డిసిసి ప్రధాన కార్యదర్శి,ఎండి మజహర్ ఫకీర్ కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లిలో మాదిగ అమరవీరులకు నివాళులు



**భూదాన పోచంపల్లి, మార్చ్ 01 (ప్రజాజ్యోతి)**1994 జులై 7న ఏర్పడినటువంటి ఎమ్మార్పీఎస్ ఉద్యమం 30 సంవత్సరాలకు పైగా మాదిగ హక్కుల కోసం పోరాడుతూనే ఎస్సీ వర్గీకరణకై అలుపెరుగని పోరాటం చేసి ఉద్యమంలో అసువులు బాసినా మాదిగ అమరుల త్యాగ ఫలితమే నేటి ఎస్సి వర్గీకరణ సాధించడంతో వారికి అంకితం చేస్తున్నామని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పాముకుంట్ల బస్వయ్య పట్టణ అధ్యక్షుడు పెద్దల శ్రీను అన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల సంస్కరణ సభ జరిగింది. ఈ సందర్భంగా నాయకులు అమరులకు నివాళులు అర్పించి అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వంతో పోరాడుతున్న క్రమంలో సుదీర్ఘ ప్రయాణంలో ఎందరో మాదిగ అమరుల ప్రాణాలు త్యాగం చేయడం జరిగింది. ఆ మాదిగ అమరవీరుల త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ 32 లక్షల మంది రాష్ట్ర మాదిగ ప్రజలకు న్యాయం జరిగింది. మాదిగ అమరవీరులకు నిజంగా న్యాయం జరగాలంటే వారి కుటుంబాలను తక్షణమే ప్రభుత్వమే ఆదు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాముకుంట్ల బస్వయ్య పట్టణ అధ్యక్షుడు పెద్దల శ్రీను బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పోతగాళ్ల దానయ్య ఎమ్మార్పీఎస్ నాయకులు కుక్క స్వామి ఎడ్ల లింగస్వామి కుక్క కుమార్ కుక్క బాల నరసింహ నల్ల శివకుమార్ కొమ్ము గణేష్ కొండమడుగు మల్లేష్ మూటపురం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పాముకుంట గ్రామంలో బెల్ట్ షాపులు కొనసాగిస్తే కేసులు తప్పవు : ఆలేరు ఎక్సైజ్ సిఐ దీపిక హెచ్చరిక

## ప్రజా జ్యోతి వార్త కు స్పందన.



**రాజాపేట, మార్చి 1 (ప్రజా జ్యోతి)**రాజాపేట మండలంలోని పాముకుంట గ్రామంలో ఎవరైనా బెల్ట్ షాపులు కొనసాగిస్తే, అక్రమంగా మద్యం విక్రయిస్తే కేసులు తప్పవని ఆలేరు ఎక్సైజ్ సీఐ దీపిక హెచ్చరించారు. ప్రజా జ్యోతి లో ప్రచురితమైన వార్త స్పందన తో.శనివారం పాముకుంట గ్రామంలో పలు ఇండ్లలో బెల్ట్ షాపులు కొనసాగిస్తున్నారనే అనుమానంతో సోదాలు చేశారు. వేలంపాట పాడినట్లు తెలియడంతో ఆమె మాట్లాడుతూ పాముకుంట గ్రామంలో అక్రమ మద్యం విక్రయించిన వారిపై వెంటనే కేసులు నమోదు చేస్తామని, వేలంపాట మరో తప్పిదమని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. రాజపేట మండలంలోని నాలుగు వైన్స్ దుకాణాల యజమానులకు ఇట్టి విషయాన్ని కూడా సిఐ తెలియజేశారు.

# మూసీ పునర్జీవంపై సీఎం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి

## - సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. వీరయ్య





**భూదాన్ పోచంపల్లి, మార్చ్ 01 (ప్రజాజ్యోతి)** మూసీ పునర్జీవం, సుందరీ కరణ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కార్యక్రమంపై రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం జరిపి మూసీ శుద్ధికరణ, ప్రక్షాళనపై డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రోజున భూదాన్ పోచంపల్లి మండలంలోని పిల్లాయిపల్లి గ్రామంలోని ఎస్.ఆర్.ఎస్. గార్డెన్ లో సిపిఎం జిల్లా నాయకత్వ స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు ప్రారంభం సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో వీరయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆర్భాటంగా తీసుకున్న మూసి ప్రక్షాళన అనే అంశాన్ని సిపిఎం పార్టీ స్వాగతిస్తుంది కానీ మూసిని ఆధారం చేసుకుని మూసి ఇరువైపులా జీవిస్తున్న పేద మధ్యతరగతి ప్రజల నివాస ప్రాంతాలను కూల్చడం సరైనది కాదని, అదేవిధంగా మూసి ఆధారిత ప్రాంతాలలో పెరుగుతున్న పరిశ్రమల కాలుష్యాన్ని నివారించకుండా రోజురోజుకు పెరిగిపోతున్న పరిశ్రమల వ్యర్థాలను మూసిలో కలపడం మూలంగా నీటి కాలుష్యం పెరిగి ప్రజలకు అనేక రకాల చర్మవ్యాధులు, గర్భకోశ వ్యాధులు, క్యాన్సర్ లాంటి అనేక రకాలైన జబ్బులు వస్తున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వం మూసీ కాలుష్యం నివారణకు సమగ్రమైన సర్వే చేసి వాటిని నివారణకు అన్ని రాజకీయ పార్టీలతో చర్చించి నివారణకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ మాట్లాడుతూ పోచంపల్లి ప్రాంతం మొత్తం మూసీ ప్రాజెక్టు ఆధారితంగా రైతులు తమ పంటలను సాగు చేస్తూ జీవిస్తున్నారని, వ్యవసాయపై ఆధారపడి కూలీలు, వృత్తిదారులు కూడా అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ శుద్ధీకరణకు అవసరమైన చోట ఈటిపీలు, ఎస్టిపీలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మూసీ ప్రక్షాళన కోసం రానున్న కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జెల్లెల పెంటయ్య, బూరుగు కృష్ణారెడ్డి, గుంటోజు శ్రీనివాసచారి, మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి , దుబ్బాక జగన్,మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి , అందెల జ్యోతి శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి సభ్యులు పగిళ్ల లావణ్య, పగిళ్ల మల్లారెడ్డి, బాత్క బిక్షపతి, నర్సింహ, అశోక్ జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో మొదలైన కరెంట్ కష్టాలు



**నాంపల్లి,మార్చి,01(ప్రజా జ్యోతి)**:పదేండ్ల కెసిఆర్ ప్రభుత్వం హయంలో కరెంటు కష్టాలు లేకుండా 24 గంటలు కరెంటు ఉండేదని, ఈ కాంగ్రెస్ పాలనలో కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో, తెలియడం లేదని సింగిల్ విండో మాజీ చైర్మన్ నక్క చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం నాంపల్లి లో మీడియాతో మాట్లాడారు. రాత్రనక పగలనక వేళా పాల లేని కరెంటు కోతలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని. ఈ మార్చి మాసంలోనే ఇలా ఉంటే ముందు ముందు ఏప్రిల్, మే,మాసాలలో కరెంటు పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వము స్పందించి గతంలో లాగా కేసీఆర్ పాలనలో అందించిన విధంగా నిరంతరం కరెంటును అందించి ప్రజల కష్టాలు తీర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ బెల్లి సత్తయ్య, మండల యువ నాయకులు బుడిగపాక గోవర్ధన్, గౌరు కిరణ్, గంజి సంజీవ, ఎదుల్ల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు..

# నేడు హాలియా ఆదిత్య కేర్ హాస్పిటల్ ఉచిత గుండె వైద్య శిబిరం

**హాలియా,మార్చి1(ప్రజా జ్యోతి)**: హాలియా పట్టణంలోని ఆదిత్య కేర్ హాస్పిటల్లో నేడు ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ ఎండి. డాక్టర్ నులక రవీందర్ రెడ్డి తెలిపారు.శిబిరంలో బి ఎం టి టెస్ట్,షుగర్,ఈసీజీ వంటి పరీక్షలను ఉచితంగా చేయనునట్లు చెప్పారు. అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న పేదలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు.

# టంగుటూరులో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

## ఉపాధ్యాయులైన విద్యార్థినులతో స్కూలు ఉపాధ్యాయులు



**ఆలేరు, మార్చి01,(ప్రజా జ్యోతి)**: ఆలేరు మండలం టంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సెల్ఫ్ గవర్నమెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, జిల్లా ఉన్నత అధికారులుగా విధులు నిర్వహించారు. పవిత్రమైన వృత్తి అయిన ఉపాధ్యాయులుగా తమకు ఎంతో సంతోషాన్నిచ్చిందని, భవిష్యత్తులో తాము ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించే అవకాశం రావాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేగా జీప్ ప్రణయ్, జిల్లా కలెక్టర్ గా ఎస్ కార్తీక్, జిల్లా విద్యాధికారిగా ఏ హర్షవర్ధన్, మండల విద్యాధికారిగా వి. వి సద్భావన, ప్రధానోపాధ్యాయురాలుగా జి భవాని, ఏ ఏ పీ సి చైర్ పర్సన్ గా ఎన్ వైష్ణవి, సర్పంచ్ గా కే రామ్ చరణ్ లు వ్యవహరించగా, స్కూలు ప్రధాన ఉపాధ్యాయులు కే రమాదేవి, ఉపాధ్యాయులు రవికుమార్, శ్రీనివాస్, కుమారస్వామి, ఎండిఎం కాజా ఆలీ, జయశ్రీ, లింగయ్య తోడ్పాటు అందించారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 01, (ప్రజాజ్యోతి) :** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంజూరు చేసిన 20 లక్షల రూపాయల విలువైన సిసి రోడ్డు పనులను మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి శనివారం ప్రారంభించారు. చిమిర్యాల గ్రామ అభివృద్ధి కోసం అడిగిన వెంటనే 20 లక్షలు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని చిమిర్యాల గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# స్వపరిపాలన దినోత్సవం



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 01, (ప్రజాజ్యోతి) :** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు శనివారం సుపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు అధ్యాపకులుగా వ్యవహరించారు. ఎమ్మెల్యేగా మంచాల శివ, జిల్లా కలెక్టర్ గా సిహెచ్ మానస, డీఈఓ గా రిషికేష్, ఎంఈఓ గా జాహ్నవి, ప్రధానోపాధ్యాయురాలుగా వరుణ్, ఉపాధ్యాయులుగా పలువురు విద్యార్థులు వ్యవహరించారు. సాయంత్రం జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ గోలి శ్రీనివాస్, హెచ్ఎం మాధవరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరుల ఆశయాలను సాధిస్తాం



**నాంపల్లి,మార్చి,01(ప్రజా జ్యోతి)**:మాదిగ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని శనివారం నాంపల్లి మండలంలోని చిట్టెంపహాడ్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బుసిపాక నరేష్ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించడం జరిగింది. జిల్లా సీనియర్ నాయకులు బుసిపాక ఏడుకొండలు మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఉద్యమం కోసం అమరులైన మాదిగలను స్మరించుకుంటూ. అమరవీరుల ఆశయాలను సాధిస్తామని గుర్తు చేసుకుంటూ, వారు చేసిన త్యాగాలను కొనియాడారు .ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల గౌరవ సలహాదారుడు బూసిపాక లక్ష్మయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా సాంస్కృతిక కళాకారుడు బుషిపాక ప్రసాద్ మాదిగ, మండల నాయకులు రాములు, నరసింహ, యాదయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక మాఫియా కు సహకరిస్తూ, తప్పించుకుంటున్న రెవెన్యూ అధికారులు

**రాజపేట, మార్చి 1 (ప్రజా జ్యోతి)**రాజపేట మండలంలో ఇసుక మాఫియా రెవెన్యూ అధికారుల సహకారంతో ఇష్టరాజ్యంగా జరుగుతోంది. దీంతో అటు పోలీసు, ఇటు ప్రజలు జర్నలిస్టులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ రోజు గత నెల 27వ తేదీ రికార్డు స్థాయిలో 14 ట్రాక్టర్లకు ఇసుక రవాణా అనుమతి ఇవ్వడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు లెక్కలు తప్పి ఇసుక జరిగింది. ఈ విషయంపై ఇన్చార్జి తహసిల్దార్ కి చెప్పగా ఇసుక రవాణా అనుమతి కోసం తనకు నాయకుల నుండి తీవ్రవత్తిడి వస్తున్నట్లు చెప్పారు. వాగు నీరు ప్రవహిస్తున్నప్పటికీ ప్రత్యేకంగా జెసిబిలు పెట్టుకు ని ఇష్టం వచ్చినట్లుగా ఇసుక రవానా చేసుకున్నారు. అత్యవసరం లేకున్నా ప్రభు త్వ అభివృద్ధి పనులు కాకున్నా 14 ట్రాక్టర్లకు ఇసుక అనుమతి ఇవ్వడంతో అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ డిప్యూటీ తాసిల్దార్ పై అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందించాలని రైతుల డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో కలెక్టర్ కు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయనున్నట్లు శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం తెలిపారు.

## నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తాం-ఎస్ఐ గోపాల్ రావు



**నిడమనూరు ,మార్చి 01(ప్రజాజ్యోతి):** వాహనదారులు రోడ్లపై నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు విధించడంతో పాటుగా కేసులు నమోదు చేస్తామని నిడమనూరు ఎస్ఐ గోపాల్ రావు హెచ్చరించారు. శనివారం నిడమనూరు మండలంలోని ముకుందాపురం గ్రామంలో వాహనాల తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా పరిమితికి మించి ప్రయాణిస్తున్న ఆటోలను ఆపి నిబంధనలు అతిక్రమించిన ఆటోలకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ గోపాల్ రావు మాట్లాడుతూ.. పరిమితికి మించి ఆటోలలో కూలీలను తరలిస్తున్న ఆటలోలకు జరిమానా విధించామన్నారు. ఈకార్యక్రమంలో నిడమనూరు ఏఎస్ఐ జ్యోజి,పోలీస్ సిబ్బంది ,తదితరులు, పాల్గోన్నారు.



## ఘనంగా బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు

### - విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 01(ప్రజాజ్యోతి):**సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల గ్రామర్ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా శనివారం బ్రిలియంట్ కల్చరల్ ఫెస్టివల్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన బ్రిలియంట్ గ్రూప్ ఆఫ్ ఇన్ స్టిట్యూషన్స్ డైరెక్టర్ జెడివి ప్రసాదరావు మాట్లాడుతూ బ్రిలియంట్ విద్యాసంస్థలలో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా విద్యాబోధన జరుగుతుం దన్నారు.విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాలను సాధించాలని అన్నారు.కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి తల్లిదండ్రులకు,గురువులకు,పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు.పరీక్షలంటే భయాన్ని వదిలేయాలని అన్నారు.రానున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులందరూ ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సాగర్ రెడ్డి,ఇంచార్జ్ మల్లికార్జున్,ఉపాధ్యాయులు,సిబ్బంది,విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలపై 'గ్యాస్' బండ

### - సిఐటియు జిల్లా నాయకులు ఎస్ కె యాకూబ్



**గరిడేపల్లి,మార్చి 01(ప్రజా జ్యోతి):**అంగన్వాడీల్లో పౌష్టికాహార పంపిణీ నిర్వాహకులకు గ్యాస్ బండ గుదిబండలా మారిందని సిఐటియు జిల్లా నాయకులు ఎస్ కె యాకూబ్ అన్నారు.శని వారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి కేంద్రంలో ఏర్పాటు చేసిన అంగన్వాడీ టీచర్ల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకవైపు వంటగ్యాస్ సిలిండర్ ధర అమాంతం పెరుగుతుండగా మరోవైపు ప్రభుత్వం నుంచి విడుదల కావాల్సిన గ్యాస్ బిల్లులు సకాలంలో రాకపోవడం అంగన్వాడీ టీచర్లకు తలనొప్పులు తెచ్చిపెడు తోందన్నారు.ఎన్నికల హామీలో ఇచ్చిన కనీస వేతనం 18000 రూపాయలు ఇవ్వాలని,ఇంటి అద్దెలు, ఈవెంట్ బిల్లులు,టీచర్స్ అయాలకి,రి టైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్స్ కి మూడు లక్షల అయాలకు రెండు లక్షల ఇవ్వాలని డిమాండ్ చేశారు. మొబైల్ ఫోన్లలతో మొత్తం డేటా ఆపరేటింగ్ చేస్తున్న టీచర్స్ కి ల్యాప్ ట్యాప్ ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పి ఎస్ ఆర్ సెంటర్ లో ది అరేబియన్ హలీమ్ అండ్ హరీస్ సెంటర్ ప్రారంభం

### ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,పిసిసి సభ్యులు,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 01(ప్రజాజ్యోతి):**ముస్లింలకు పవిత్ర మాసం రంజాన్ అనగానే ప్రతి ఒక్కరికి నోరూరించే హలీమ్ సెంటర్ గుర్తుకు వస్తుందని,పిఎస్ ఆర్ సెంటర్ లో అరేబియన్ హలీమ్ సెంటర్ ఏర్పాటు చేయడం హర్షణీయమని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి,పిసిసి సభ్యులు,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు.శనివారం రాత్రిసూర్యాపేట పట్టణంలోని పిఎస్ ఆర్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన ది అరేబియన్ హలీమ్ అండ్ హరీస్ సెంటర్ ను వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా ఉపావాస దీక్షలో వుండే ముస్లిం సోదరులు,మరియు హిందువులు హలీమ్ సెంటర్ కు వచ్చి రుచికరమైన హలీమ్ మరియు హరీష్ లను కొనుగోలు చేయాలని అన్నారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ లు బైరు శైలేందర్,పోలగాని బాలు గౌడ్,వేములకొండ పద్మ,జహీర్,నాగుల వాసు,పందిరి మల్లేష్,ఆలేటి మాణిక్యం,మాద నవీన్,చింత వెంకన్న,గద్దల శిరీష,బొజ్జ సంజయ్,నిర్వహకులు షేక్ గౌస్,సయ్యద్ మియాజుద్దిన్,మెహనాజ్,జాని,రఫి,నసీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక శాంతియుత వాతావరణంలో రంజాన్ జరుపుకోవాలి...!

**రంజాన్ మాసంలో ముస్లిం లకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలి...!!**

**- ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకే తోపుడుబండ్ల తొలగింపు**

**- పీస్ కమిటీ మీటింగ్ లో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్**



**మిర్యాలగూడ, మార్చి 01,( ప్రజాజ్యోతి ):-** ఆధ్యాత్మిక శాంతియుత వాతావరణం లో రంజాన్ మాసం ప్రార్థనలు జరుపుకోవాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. శనివారం స్థానిక సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన పీస్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లింలకు ఎలాంటి అంతరాయం లేకుండా తాగు నీరు , విద్యుత్ సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తౌలుత జమాతే అవామ్ అధ్యక్షుడు ఎం.ఎ.సమీఖాద్రీ మాట్లాడుతూతెల్లవారుజామున సహరి, సాయంత్రం ఇఫ్తార్ సమయంలోనే విద్యుత్ సరఫరా లేకుండాపోతుందని సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన సమస్యలను తొలగి ంచేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అ నంతరం ట్రాఫిక్ సమస్యపై జరిగిన సమావేశంలో సబ్ కలెక్టర్ అమిత్ మాట్లాడుతూప్రజల ఇబ్బందులు తొలగించడానికే ప్రధాన రోడ్డులో ఫుట్ పాత్ పై బండ్లను తొలగించేచర్యలు తీసుకుంటు న్నామన్నారు. అసలు ఫుట్ పాత్ పై ఎలాంటి వ్యాపారాలు చేయడానికి అవకాశం లేదని ఫుట్ పాత్ వ్యాపారుల కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. తహసీల్దార్ ఎన్.హరిబాబు మాట్లాడుతూ పట్టణంలోని 5 ప్రభుత్వ స్థలాలు గుర్తించామని వాటిలో వ్యాపారాలు చేసుకోవాలని ఆయన తెలిపారు. గత 60 ఏళ్ల నుండి ఫుట్ పాత్ లపై వ్యాపారులు జీవిస్తున్నారని వారిని ఇబ్బంది పెట్టవద్దంటు కొందరు నాయకులు కోరగా ఏది ఏమైనా ట్రాఫిక్ మెరుగు పరచడానికి తప్పదని డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు అన్నారు. ప్రజల మేలు కోసం కఠినంగా వ్యవహరించక తప్పదని ఆయన తెలిపారు. సోమవారం ఐదు ప్రదేశాలను ఫుట్ పాత్ వ్యాపారులకు చూపుతామని మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ అన్నారు. సమావేశంలో డిఎెఓ శ్రీనివాస్ శర్మ, ఎంపీడిఓలు ఎం.శేషగిరిశర్మ, శ్రీనివాస్ మూర్తి, ఎంపీఓ మాతంగి రమేష్, విద్యుత్ ఎడిఎ కె. రవికుమార్, సీఐలు నాగార్జున, వీరబాబులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగామాదిగ అమరవీరుల దినోత్సవం

**మునగాలమార్చి 01 (ప్రజా జ్యోతి):–**పద్మశ్రీమందకృష్ణ మాదిగఆదేశాలమేరకు మునగాల మండలకేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ మండలఅధ్యక్షులు గుడిపాటి కనకయ్యమాదిగ అధ్యక్షతన అమరవీరులదినోత్సవం ఘనంగా నిర్వహించచడంజరిగింది,ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ %ఇ% ఎం.ఎస్.పి. జిల్లాప్రధానకార్యదర్శిలు కొత్తపల్లి అంజయ్యమాదిగ,పాతకోట్ల నాగరాజుమాదిగ,లుపాల్గొని అమరవీరుల చిత్ర పటాలకు ఘనంగానివాళులు అర్పించారు,అనంతరం వారు మాట్లాడుతూ గౌ, శ్రీ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలుగా దండోరా ఉద్యమం ద్వారా ఎస్సీ వర్గీకరణలి కోసంగత ప్రభుత్వాల ను ముచ్చెమటలు పట్టించారు, ఎస్సీ వర్గీకరణ కోసం అనేక మంది ప్రాణ త్యాగంచేశారు,వారిత్యాగాల ఫలితమే ఈరోజు ఎస్సీ వర్గీకరణ కోసం చట్టం రాబోతుంది,వారి త్యాగాలనుస్మరించుకుంటూ ఘనంగానివాళులుఅర్పించారు, ఈకార్యక్రమంలో ఎం.ఎస్. పి. మునగాల మండలఅధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు గద్దల అశోక్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీనుమాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీమండల



ఉపాధ్యక్షులు మొలుగూరి వెంకటేశ్వర్లు,బరాఖాత్ గూడెం గ్రామశాఖ అధ్యక్షుడు గుడిపాటి పెద్ద కనకయ్య మాదిగ, సీతానగరం గ్రామశాఖఅధ్యక్షులు పుల్లూరి వెంకటేశ్వర్లు, ఆకుపాముల గ్రామశాఖఅధ్యక్షులు తాళ్లపాక వీరబాబు,రేపాల గ్రామశాఖఅధ్యక్షులు మేరీగ వెంకటేశ్వర్లు,గంట బాబు, లంజపల్లి వినయ్ కుమార్,సిర్రా గణేష్,దావీదు,వివిధగ్రామాల అధ్యక్షులు తదితరులుపాల్గొని మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు,

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**తుర్కపల్లి మండలం ,మార్చ్01( ప్రజా జ్యోతి)**తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా ఒక్కరోజు విధులు నిర్వహించారు. విద్యాశాఖ మంత్రిగా వల్లపు రుచిత, ఎమ్మెల్యేగా మార్కాపురం కావ్య శ్రీ, ఎంపీగా వాంకుడోత్ అర్జున్, జిల్లా కలెక్టర్ గా అంగడి దీక్ష, జిల్లా పరిషత్ చైర్మన్ గా పెండెం లక్ష్మి ప్రసన్న, డిప్యూటీ కలెక్టర్గా మీసాల కిరణ్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారిగా ఆకుల సత్యలక్ష్మి, ఎంపీడీవో గా బర్ల నవీన్ కుమార్, మండల విద్యాశాఖ అధికారిగా తలారి అభిలాష్, ప్రధానోపాధ్యాయులుగా పెండెం ఉదయ్ కుమార్ పాత్రలను పోషించారు. ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు రాంపల్లి శ్రీనివాస్ ఉపాధ్యాయులు బల్ల ఉపేందర్ రావు, దేస శ్రీనివాసాచారి, పలుగుల సతీష్ కుమార్, ధూళిపాల జ్యోతి, ముసుకుల సుజాత ,చింతలపూడి విశ్వేశ్వరరావు, భాశెట్టి విష్ణు, బండి మధుకర్ ,బీరవెల్లి హరిత, రాజమైన అంబాజీ, ఆదరాశి పల్లి వెంకటలక్ష్మి, మల్లెం చంద్రమౌళి పర్యవేక్షించారు

# తెలంగాణ రైతుల ఉసురు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగులుద్ది

### సూర్యపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి.



**పెన్ పహాడ్ మార్చి 01(ప్రజా జ్యోతి):**పెన్ పహాడ్ మండల పరిధిలోని . గాజుల మల్కాపురం, చిన్న గారకుంట తండా గ్రామాల్లో శనివారం ఎండిన పంట పొలాలను పరిశీలించిన మాజీమంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి పంట పొలాలను చూసి కంట నీరు పెట్టారు.జగదీష్ రెడ్డి రాకతో తరలివచ్చిన వేలాది మంది రైతులు మాజీ మంత్రి ముందు రైతులు గోడును విలపించారు.ఎండిన పొలాల్లో గొర్రెలు, పశువులకు మేతగా ఇచ్చామని విలపించిన రైతులు. ఆవేదనతో మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో మీరున్నప్పుడు ఒక్క ఎకరం ఎండలేదని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు.పుష్కలంగా నీళ్లతో మడికట్లలో చేపలు కూడా పట్టుకున్నామని నేడు ఎండిన పొలాలను మళ్ళీ చూడాల్సిన దుస్థితి ర్పడిందన్నారు.మీరే మా రైతులను కాపాడాల ని,రైతులతో పాటు, పెద్దఎత్తున గిరిజన మహిళ రైతులు సైతం వేడుకున్నారు.మరోచోట పొట్టదశ లో ఉన్న పొలాన్ని కాపాడుకునేందుకు వాటర్ ట్యాంకర్ తో నీళ్లు పెడుతున్న రైతు గుండు వెంకన్న ను .చూసి చలించిపోయిన మాజీమంత్రి జగదీష్ రెడ్డి తో ాట్లాడారు.మీ హయాంలో నీరు, కరెంట్ కష్టాలు లేకుండా ధీమాగా పంటలు పండించుకున్నామని అన్నారు.దింపుడుగల్లం ఆశగా ట్యాంకర్ నీళ్లు పెటుకున్నాం సర్ అంటూ ఆవేదన వ్యక్తపరిచారు.ఎండిన పంటలు చూసి మాజీ మంత్రి జగదీష్ రెడ్డి కంటతడి పెట్టుకున్నారు.అప్పులు తీర్చాల్సిన పంట లను పశువులను మేపాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు.రైతన్నల గోసలకు చలించి. కంటతడి పెట్టుకున్న మాజీమంత్రి పత్రిక విలేకరులతో మాట్లాడుతూప్రభుత్వనికి రెండు చేతులు జోడించి దండం పెట్టి చెపుతున్నాను, రైతులు అప్పులు తెచ్చి కష్టపడి పెట్టుబడి పెట్టి వేసుకున్న పంటలను కాపాడాలన్నారు . పంటలను ఎండబెట్టిన కాంగ్రెస్ కు. రైతుల ఉసురు పోసుకుంటుందన్నారు. ఇచ్చేందుకు నీళ్లున్నా. ఇసుక వ్యాపారానికి పంటలు ఎండబెడుతున్నారు.కృష్ణా, గోదావరిఆయకట్టులో పొలాలు ఎండిపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పాపమే అన్నారు.ప్రభుత్వాన్ని నమ్మి పంటలు వేసి నష్టపోయామని రైతులు కన్నీళ్ళు పెడుతున్నారు.గోదావరిలో 10 వేల క్యూసెక్కుల నీటి లభ్యత ఉన్నా ఇసుక వ్యాపారం కోసం రైతులను ఎండబెడుతున్నారు.ఒక్క కన్నెపల్లి పంప్ హౌస్ బటన్ ఆన్ చేస్తే పంటలన్నీ పండుతాయి.కాళేశ్వరం మా చేతికి ఇస్తే కేవలం మూడు రోజుల్లో చివరి ఎకరం వరకు నీళ్ళు పారిస్తామని సవాల్ చేసినారు.ఎక్కడ కేసీఆర్ కి పేరొస్తుందోనని రైతుల ఉసురు తీస్తున్నది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.బీ ఆర్ ఎస్ హయాంలో ప్రతి ఎకరానికి నిరందించాం.కాంగ్రెస్ ఇసుక వ్యాపార దాహానికి రైతులు నష్టపోతున్నారు.ఇప్పటికైనా ఉత్తమ్ కళ్ళు తెరిచి ఉన్న పంటలనైనా కాపాడాలని డిమాండ్ చేశా రు.పంటలు ఎండి గత్యంతరం లేక గొర్ల, పశువులకు మేతకు అమ్ముకుంటున్నరని ఆవేదన చెందినారు.సమైక్యాంధ్రలో జరిగినట్టు ఇప్పుడు మళ్ళీ రైతులు నష్టపోతున్నారు. పేరుకే నీళ్ళు ఇస్తున్నామని చెబుతున్నా ఎక్కడా పొలాలకు అందడంలేదు అన్నారునీళ్ళు ఇవ్వాల్సిన ఉత్తమ్ మేత కోసం గొర్లను పంపుతున్నాడని రైతులంటున్నారు.ప్రభుత్వానికి చేతులెత్తి మొక్కుతున్నా రైతులకు సాగు నీరివ్వండి. రైతులను చంపకండి. వేడుకుంటున్నానన్నారు. ఆయన వెంట మాజి ఎంపీపీ నెమ్మది బిక్షం.బి.ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యూగేందర్ సింగిల్ విండో. చెర్మెన్ వెన్న సీతారాం రెడ్డి.నాతల జానకి రాంరెడ్డి.. జిల్లా బి.ఆర్ ఎస్ నాయకుడు నిమ్మల శ్రీనివాస్.మాజీ కౌన్సెలర్ షేక్ బాషా, మురిశెట్టి శ్రీనివాస్, తూముల ఇంద్ర సేనరావు,మిర్యాల వెంకటేశ్వర్లు, ఎంపిటిసి సభ్యులు జూలకంటి వెంకటరెడ్డి మాజీ సర్పంచులు షేక్ షరీఫుద్దీన్,లక్ష్మణ్.దావత్ మోతిలాల్ నాయక్, రైతులు ధారావత్ నగేష్, షేక్ గురక ,కొండేటి వెంకట్ రెడ్డి , గుండు వెంకన్న, జిల్లా మండల వివిధ గ్రామాల టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతు సోదరులు మహిళా రైతులు భారీగా పాల్గొన్నారు. అనంతరం చెట్ల ముకుందాపురం గ్రామంలో జిల్లా బి ఆర్,ఎస్ నాయకులు అనారోగ్యంతో బాధపడుతున్న జిల్లా టిఆర్ఎస్ నాయకులు కొండమీది గోవిందరావు ను పరామర్శించినారు. అనంతారం గ్రామానికి చెందిన ఉపేందర్ దంపతులను ఆశీర్వదించినారు అదేవిధంగా అదే గ్రామానికి చెందిన టిఆర్ఎస్ మండల నాయకులు పల్లెపగు మధు సతీమణి పల్లె పంగు రాణి కాలంలో ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించినారు.



# కాంగ్రెస్ పార్టీ నుండి యరగాని గుర్వయ్య సస్పెండ్

### -మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి

**గరిడేపల్లి,మార్చి 01(ప్రజా జ్యోతి):**కాంగ్రెస్ పార్టీ నుండి యరగాని గుర్వయ్య ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు సస్పెండ్ చేసినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి తెలిపారు.గత కొంత కాలం క్రితం టీఆర్ఎస్ నుండి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిన రాయిని గూడెం గ్రామానికి చెందిన యరగాని గురవయ్య పార్టీనీ మరియు కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తూ అక్రమ కేసులు బనాయిస్తూ పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ప్రవర్తిస్తునందున సస్పెండ్ చేయటం జరిగిందన్నారు.

# ఈ నెల 9న నాంపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం



**నాంపల్లి,మార్చి,01(ప్రజా జ్యోతి):**మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 9న ఆదివారం కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి మరియు ఫీనిక్స్ ఫౌండేషన్ సంయుక్తంగా ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి పేర్కొన్నారు.ఆయన మాట్లాడుతూ మండలంలో వివిధ గ్రామాల నుంచి వైద్య శిబిరానికి రావడానికి ఉచిత రవాణా సౌకర్యం ఉంటుందన్నారు. కంటి పరీక్షలు అనంతరం ఉచిత ఆపరేషన్ సౌకర్యం కలదు అని తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోపరుచుకోవాలన న్నారు.ఉచిత కంటి పరీక్షలు ఉదయం 9నుంచి మధ్యాహ్నం 2వరకు ఉంటుంది..

# పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు పంపిణీ



**గరిడేపల్లి,మార్చి 01(ప్రజా జ్యోతి):**పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్,పెన్నులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొనుగోడు నందు నేలపట్ల స్నేహిత్ గౌడ్ జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు సుదర్శన్, వెంకటరమణ లు అందజేశారు ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ బృందం, ఇంద్రధనస్సు యూత్ సభ్యులు పోలంపల్లి పెద్ద సైదులు,రేఖ అశోక్,వీరమళ్ళ గురుస్వామి, చామకూరి పవన్,కోడి వీరబాబు, వీరమల్ల వెంకటేష్,కోమరాజు గౌతమ్,వీరమల్ల లక్ష్మీనారాయణ, పొలంపల్లి చిన్న సైదులు,చామకురి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఎలక్ట్రిక్ నానో ట్రాక్టర్ ను ప్రదర్శించడం అభినందనీయం



**తుర్కపల్లి మండలం, మార్చ్01 ( ప్రజా జ్యోతి)** జనవరి నెలలో ఢిల్లీలో జరిగిన నేషనల్ యూత్ ఫెస్టివల్ 2025 లో మోడల్ స్కూల్, జూనియర్ కాలేజ్ విద్యార్థులు రూపొందించిన ఎలక్ట్రిక్ నానో ట్రాక్టర్ ప్రదర్శించడం అభినందనీయమని బైటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అధినేత డాక్టర్ కస్తూరి శివప్రసాద్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో గల మోడల్ స్కూల్ విద్యార్థులు లూనావత్ అఖిల్, బానోత్ తరుణ్ లకు జ్ఞాపకతో పాటు ఒక్కొక్కరికి ఐదువేల రూపాయల పారితోషికాన్ని, నూతన పరిశోధనల ఆవిష్కరణ నిమిత్తం 50 వేల రూపాయల పారితోషికాన్ని గైడ్ టీచర్ కోట నవీన్ కుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేర్చుకో, సంపాదించు ,సేవ చేయి అనే నినాదంతో సామాజిక బాధ్యతగా మా వంతు సహాయంగా ప్రోత్సాహకాన్ని అందిస్తున్నామని, భవిష్యత్తులో నిజంగా కష్టపడే వారికి మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, నూతన ఆవిష్కరణలు మేము ప్రోత్సహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అంబటి శోభారాణి, బైటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ బృందం పుల్లయ్య, కుర్మయ్య, రవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## ఉమ్మడి నల్గొండ జిల్లా డి సి ఎం ఎస్ పర్సన్ ఇంచార్జిగా బాధ్యతలు చేపట్టిన అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్



**నల్గొండ మార్చి 01(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ఉమ్మడి నల్గొండ జిల్లా సహకార, మార్కెటింగ్ సొసైటీ పర్సన్ ఇంచార్జిగా అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ శనివారం పదవీ బాధ్యతలను చేపట్టారు. డిసిఎంఎస్ ల పాలక వర్గ కాలపరిమితి గత నెల 25 న ముగిసినందున రాష్ట్ర సహకార మరియు రిజిస్ట్రేషన్ కోపరేటివ్ సొసైటీల కమిషనర్ ఉమ్మడి నల్గొండ జిల్లా డి సి ఎం ఎస్ పర్సన్ ఇంచార్జిగా రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ను నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ శ్రీనివాస్ శనివారం ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిఎంఎస్ పర్సన్ ఇంచార్జిగా పదవి బాధ్యతలను చేపట్టారు. ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీఎంఎస్ పర్సన్ ఇన్చార్జిగా పదవి బాధ్యతలు చేపట్టిన అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ కు జిల్లా సహకార శాఖ అధికారి పత్యా నాయక్, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆంజనేయ స్వామి ఆలయంలో డి.ఎస్.పి ప్రత్యేక పూజలు



**హాలియా,మార్చి1(ప్రజా జ్యోతి)**హాలియాలోని స్వయంభు భక్తాంజనేయ స్వామి ఆలయంలో శనివారం సాయంత్రం మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రాజశేఖర్ రాజుకు ఆశీర్వచనం అందజేసి తీర్థ ప్రసాదాలు ఇచ్చారు.ఆయన వెంట మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరు నారాయణ గౌడ్,గౌనీ రాజా రమేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## పిల్లలమర్రిలో భక్తి శ్రద్ధలతో అగ్ని గుండాలు



**సూర్యాపేట రూరల్,మార్చి 01(ప్రజాజ్యోతి):**మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి గ్రామంలో మహాశివ రాత్రి వేడుకల్లో భాగంగా శనివారం తెల్లవారు జామున అగ్ని గుండాల కార్యక్రమాన్ని ఎరకేశ్వర స్వామి దేవాలయం ఎదుట భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.మహాదేవ నామేశ్వర స్వామి దేవాలయం నుంచి స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను గ్రామ పురవీధుల గుండా పల్లకిలో ఊరేగింపుగా తీసుకొచ్చారు.సాంప్రదాయ బద్ధంగా ప్రభను కట్టి ఓం నమ: శివాయ నామస్మరణ చేస్తూ అగ్ని గుండాలలో నడిచారు.వారిని అనుసరిస్తూ భక్తులు సైతం అగ్ని గుండాల్లో నడుస్తూ మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి చైర్మెన్ గవ్వ వెంకటకృష్ణరెడ్డి, డైరెక్టర్లు చిత్తలూరి సతీష్, చెరుకుపల్లి బుచ్చి రాములు, వల్లాల జానీ యాదవ్, నక్కల సైదులు, బట్టు- నాగరాజు యాదవ్, చెరుకుపల్లి కృష్ణయ్య, మొగిలి ఎల్లయ్య, ఎర్రంశెట్టి వెంకటేష్, ఓబల్లోజు చంద్రశేఖర్, రాయల భారతమ్మ, చింత సునంద, షేక్ జానీ మియా గ్రామస్తులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ భవన నిర్మాణాన్ని 2 నెలల్లో పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నల్గొండ మార్చి 01(ప్రజాజ్యోతి ప్రతినిధి):** మాడుగులపల్లి మండల కేంద్రంలో చేపట్టిన గ్రామపంచాయతీ భవన నిర్మాణాన్ని 2 నెలల్లో పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం ఆమె మాడుగులపల్లి మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న గ్రామపంచాయతీ భవనాన్ని, కేజీబీవీని తనిఖీ చేశారు. అంతేకాక ప్రతిపాదిత తహసిల్దార్, ఎంపీడీవో, కార్యాలయాలతో పాటు, పోలీస్ స్టేషన్ భవనాల నిర్మాణానికి ఎంపిక చేసిన స్థలాన్ని పరిశీలించారు. ముందుగా జిల్లా కలెక్టర్ గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను తనిఖీ చేసిన అనంతరం 2 నెలల్లో పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను ఆదేశించారు. అలాగే కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్నీ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలి అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాడుగులపల్లి సమీపంలోని 257 సర్వే నంబర్లో తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలతో పాటు, పోలీస్ స్టేషన్ భవనాల నిర్మాణానికి ఎంపిక చేసిన 3 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. భవన నిర్మాణాలకు గాను 2 రోజుల్లో మ్యాపులతో సహా వివరాలు సమర్పించాలని ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యాకూబ్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, మాడుగులపల్లి తహసిల్దార్ సురేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ప్రమాదవశాత్తు కూలీల ఆటో బోల్తా...

### -10మంది మహిళ కులీలకు గాయాలు
### -గాయాలైన మహిళలను108లో మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలింపు



**నిడమనూరు,మార్చి 01(ప్రజాజ్యోతి)**:ప్రమాదవశాత్తు కూలీల ఆటో బోల్తా పడి 10 మందికి గాయాలైయిన సంఘటన నిడమనూరు మండలంలోని వేంపాడు స్టేజి వద్ద శనివారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. త్రిపురారం మండలంలోని కంపసాగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కొమటిగూడెం గ్రామానికి చెందిన మహిళ కూలీలు పత్తి, మిరపకాయలు ఏరడానికి ప్రతి రోజు అటోలో హాలియా, పెద్దవూర మండలాలకు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఆటో మండలంలోని వేంపాడు స్టేజి సమీపంలోని మూలమలుపు వద్ద లారీని ఓవర్టేక్ చేసే క్రమంలో అదుపుతప్పిన ఆటో లోతట్టు ప్రదేశంలోకి పల్టీ కొట్టింది. దీంతో అందులో ఉన్న పదిమందికి గాయాలు అయ్యాయి.అక్కడున్న రెండు చెట్ల మధ్య ఆటో ఇరుక్కుపోవడంతో ప్రాణ నష్టం తప్పిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.అందులో ప్రయాణిస్తున్న 10 మంది కూలీలకు గాయాలైయ్యాయి. గాయాలైయిన మేకల రాములమ్మ, అనుముల సుజాత,జోన్నలగడ్డ మౌనిక, గజ్జి కలమ్మ,జ్యోతి,నక్క శ్రీలత మహీళా కులీలను వెంటనే స్థానికులు గమనించి గాయపడిన కూలీలను 108 వాహనంలో మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు.ఆటో బోల్తాపడిన సంఘటనలో మేకల రాములమ్మకు తీవ్రగాయాలయ్యాయి.ఆమెకు మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు ఆస్పత్రికి రాములమ్మ ను ఆటోలో తరలించారు .ఆమె చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిందని అనుముల కృష్ణయ్య ఫిర్యాదు మేరకు ఆటో డ్రైవర్ పై ఎస్ఐ గోపాల్ రావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.ఆటోలో పరిమితికి మించి కూలీలు ఉండడంతో పాటుగా అతి వేగం ప్రమాదానికి కరణమని స్థానికులు పలువురు పేర్కొంటున్నారు. పరిమితికి మించి ఆటోలలో ప్రయాణించకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ రాజేశ్వరి అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం

### - విద్యార్థులు బాగా చదువుకోవాలని చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుంది
### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ మార్చి 01(ప్రజాజ్యోతి ప్రతినిధి):** నల్గొండ జిల్లా తిప్పర్తి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ రాజేశ్వరి అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ స్పెషల్ ఆఫీసర్ రాజేశ్వరికి షోకాజ్ నోటీసు జారీచేయాలని అధికారులను ఆదేశించడమే కాకుండా, నల్గొండ చేరుకున్న వెంటనే రాజేశ్వర్ కి షో కాజ్ నోటిస్ జారీ చేస్తూ సమగ్ర శిక్ష ప్రకారం స్పెషల్ ఆఫీసర్ పాఠశాలలో ఉదయం 8 గంటల 45 నిమిషాల నుండి రాత్రి 7:30 వరకు పాఠశాలలో ఉండాలని నిబంధన ఉన్నప్పటికీ పాఠశాలలలో ఉండకుండా, పాఠశాల సమయానికి ముందే వెళ్లిపోవడం పట్ల ఆమె విధుల పట్ల నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తున్నదని పేర్కొంటూ ఇందుకుగాను రెండు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించారు. కేజీబీవీ తనిఖి సందర్భంగా జిల్లా కలెక్టర్ కిచెన్, స్టోర్ రూమ్ ను తనిఖీ చేసి శుభ్రతను, విద్యార్థులకు అందించే భోజనానికి సంబంధించిన సరుకులు, కూరగాయలు అన్నింటిని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. విద్యార్థినిలతో పలు ప్రశ్నలు వేసి జాబులను రాబట్టారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల మధ్య భాగస్వామ్యం సమన్వయం పునర్వ్యవస్థీకరణ వ్యూహాలు ఉండాలి

## ఎంఈఓ సలీం షరీఫ్



**కోదాడ టౌన్, మార్చి 1 ( ప్రజా జ్యోతి)**కోదాడప్రభుత్వ ఉన్నత పాఠశాల హుజూర్ నగర్ విద్యార్థులతో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు మాతంగి ప్రభాకర్ రావు,కొండా వెంకటేశ్వర్లు బృందం టీన్వింగ్ ఆఫ్ స్కూల్స్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోదాడను సందర్శించడం జరిగినది.ఈ కార్యక్రమం కార్యక్రమంలో మండల విద్యాధికారి సలీం షరీఫ్ పాల్గొని మాట్లాడుతూ ఆయా పాఠశాలలో విద్యాబోధన,తరగతి గదులు,బోధనా పద్ధతులు,విద్యా సామర్ధ్యాలు,పాఠశాలలో ఉన్న మౌలిక సదుపాయాలు,లైబ్రరీ,సైన్స్ ప్రయోగశాలలు,ఆట స్థలము,విద్యార్థుల క్రమశిక్షణ,ప్రభుత్వ విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు ప్రత్యేకతల గురించి సందర్శించిన బృందానికి చూపించి తెలియజేశారు.ఈ సందర్భాన కార్యక్రమ నిర్వహణ ద్వారా పాఠశాలల పునర్వ్యవస్థీకరణ కోసం మెరుగైన విధానాలు రూపకల్పనకు దారి తీస్తుందని అభిప్రాయపడినారు.ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ బాలుర కోదాడ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మీనాక్షి,ఉపాధ్యాయులు పద్మావతి,బడుగుల సైదులు,మస్తాన్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్వపరిపాలనలో అలరించిన క్రిష్ణవేణి విద్యార్థులు



**రామన్నపేట మార్చ్ 1 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో శనివారం నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ వేడుకలో విద్యార్థులు వివిధ పాత్రలలో అలరించారు. ఉపాధ్యాయులుగా, అధికారులుగా వివిధ వేషధారణలలో తమ పాత్రలకు తగ్గట్టుగా ప్రతిభా నైపుణ్యాలను ప్రదర్శించి, తరగతి గదిలో తోటి విద్యార్థులకు విద్యాబోధన చేసి అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గా వి. వెంకటరమణ, ఆడిషనల్ కలెక్టర్ గా జె. చరణ్ కుమార్, డి ఈ ఓ గా హేమశ్రీ, ఎమ్మార్వో గా బి. మహావీర్, ఎమ్ ఈ ఓ గా పి. శ్రీజ, కరెస్పాండెంట్ గా వి. వర్షిత, ప్రిన్సిపాల్ గా కె.ఉషశ్రీ తమ పాత్రలు పోషించారు. అనంతరంజరిగిన సమావేశంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. యాదగిరి అభినందించి బహుమతులు అందజేసారు



# చిరుమర్తి చంద్రశేఖర్ ను పరామర్శించిన ఊశయ్య



**నార్కట్ పల్లి, మార్చి1 ( ప్రజా జ్యోతి)**బీమండల పరిధిలోని బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన చిరుమర్తి చంద్రశేఖర్(శర్మ) ను శనివారం నాడు ఇటీవల అనారోగ్యానికి గురి అయ్యి చికిత్స చేయించుకుని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న డు అని తెలుసుకొని నార్కట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య గౌడు పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని ఆయన చేయించుకున్న రక్త.మూత్ర పరీక్ష కాగితాలు పరిశీలించి మెరుగైన వైద్యం కోసం పెద్ద ఆస్పత్రిలో చూపించుకోవాలని ఆరోగ్యంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పబ్బత్ రెడ్డి వెంకట్ రెడ్డి. మాజీ ఎంపీటీసీ బొడిగ నరసింహ. వెల్లంల మాజీ సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య.యాదవ సంఘం అధ్యక్షుడు నల్లబోతు సత్తయ్య. నార్కట్ పల్లి మండల పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు చెరుకుపల్లి రఘుపతి. చిరుమర్తి బిక్షం.తదితరులు పాల్గొన్నారు

# త్రిపురహెూటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**నార్కట్ పల్లి, మార్చి1 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని జాతీయ రహదారి నందు నూతనంగా ఏర్పాటు చేసిన త్రిపుర హెూటల్ నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల వీరేశం శనివారం నాడు ప్రారంభించినాడు. అంతకుముందు హెూటల్ యజమాని నాగరాజు గౌడ్ శాలువాగప్పి ఆహ్వానించాడు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రుచికరమైన వంటలు తయారుచేసి కస్టమర్లని ఆకర్షించే విధంగా చూడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పాశం శ్రీనివాస్ రెడ్డి. మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్. నార్కట్ పల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జేరిపోతుల భరత్ గౌడ్. నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు సటు సత్తయ్య. మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాల్ గౌడ్.ఎల్లారెడ్డిగూడెం మాజీ ఉపసర్పంచ్ వద్దే భూపాల్ రెడ్డి. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎండి సర్వర్. మాజీ వార్డ్ మెంబర్ ఎండి అజీజ్. తొలిసూరి నరసింహ. తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరా సమీక్ష




**నల్గొండ మార్చి 01(ప్రజాజ్యోతి ప్రతినిధి):** నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు నల్గొండ డివిజన్ పరిధిలోని తాగునీటి సరఫరా పై శనివారం నల్గొండ ఆర్డిఓ అశోక్ రెడ్డి ఆయా మండలాల ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లు, మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష నిర్వహించాం ు. రానున్న వేసవిలో తాగునీటి సమస్య రాకుండా ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకుండా ఉండేందుకుగాను సన్నద్ధత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల వారిగా గ్రామాలలో తాగునీటి పరిస్థితిని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓల తో సమీక్షించారు. ఈ సందర్భంగా మండలాల వారిగా గ్రామాల వారీగా తాగునీటి ఓనరులు, బోర్లు వాటి మరమ్మతులకు సంబంధించిన అంచనాలను ఆయన సేకరించారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యుఎస్ ఈ ఈ నరసింహ తదితరులు ఉన్నారు.

# మాదిగ అమరవీరులకు ఘన నివాళి



**చింతలపాలెం మార్చి 1 (ప్రజా జ్యోతి) :** ఎస్సీ వర్గీకరణ సాధనలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు శనివారం చింతలపాలెం మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అమరులైన వారి ఆత్మ శాంతి చేకూరాలని ఐదు నిమిషాల మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కనితి ప్రశాంత్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమ పోరులో అసువులు బాసిన మాదిగ అమరవీరుల సేవను గుర్తు చేసుకుంటున్నామని. ఎస్సి వర్గీకరణ విజయం అమరవీరులకు అంకితమని అన్నా రు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామినారాయణ్ గురుకుల్ అంతర్జాతీయ



## పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**చివ్వెంల మార్చి 01(ప్రజా జ్యోతి):**చివ్వెంల మండలం ఉండ్రుగొండ గ్రామంలోని శ్రీ స్వామినారాయణ్ గురుకుల అంతర్జాతీయ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ముఖ్య అతిథులు పూజ్యపాద్ మంత్ర స్వరూప్ దాస్ జి స్వామీజీ,పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్.శ్రీనివాస్ ఆనంద్,డైరెక్టర్ హార్దిక్ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాలైనటువంటి సుమారు 375 నమూనాలు,ప్రాజెక్టులు ప్రదర్శించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ శ్రీనివాస్ ఆనంద్ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం విజ్ఞాన శాస్త్రం పట్ల అభిరుచి పెంపొందించేందుకు భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వైజ్ఞానిక ప్రదర్శన సైన్స్ ఫెయిర్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు.విద్యార్థులు ప్రదర్శించిన పలు రకాల నమూనాలు ప్రాజెక్టులు చూపరులను ఎంతగానో ఆకట్టుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

# రంజాన్ మాసం ప్రారంభోత్సవ శుభాకాంక్షలు

## రిషారియా ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియదర్శిని మేడి



**నల్గొండ మార్చి 01(ప్రజాజ్యోతి ప్రతినిధి):** పవిత్ర రంజాన్ మాసం ప్రారంభోత్సవం సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గంలోని ముస్లిం సోదరసోదరీమణులకు రిషారియా ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియదర్శిని మేడి శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసంలో నిర్వహించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, ఆనందం వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని పేర్కొన్నారు. సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకోవడం సంతోషకరమని అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ప్రతీ కుటుంబంలో ఆనందోత్సాహాలు వెల్లివిరియలని ఆమె ఆకాంక్షించారు.

## మద్యం మత్తులో భార్య ను చంపిన భర్త...



**దేవరకొండ మార్చి 01( ప్రజా జ్యోతి)** మద్యం మత్తులో భార్యను చంపిన ఘటన ముదిగొండ గ్రామంలో చోటుచేసుకుంది దేవరకొండ పట్టణ సీఐ నరసింహులు తెలిపిన వివరాల ప్రకారం దేవరకొండ మండలం ముదిగొండ గ్రామంలో నివసిస్తున్న భార్యాభర్తలు అయినా కొత్యం లక్ష్మయ్య, వెంకటమ్మలకు ఇద్దరు కుమారులు. వారు హైదరాబాదులో నివాసం ఉంటున్నారు గత కొన్ని రోజులుగా వీరిద్దరి మధ్య గొడవలు తరచూ జరుగుతూ ఉండేవి బాగా మద్యం సేవించి ఇంటికి వచ్చిన లక్ష్మయ్య తన భార్య అయిన వెంకటమ్మతో గొడవకు దిగాడు మాట మాట పెరిగి ఇద్దరు మధ్య గొడవ పెద్దదిగా మారింది విపరీతంగా ఇద్దరు తిట్టుకుంటూ మద్యం మత్తులో ఉన్న లక్ష్మయ్య భార్య అయిన వెంకటమ్మను చేతితో నెట్టి వేయడంతో ఆమె కింద పడి నేలకు బలంగా తల వెనుక భాగం తగలడంతో తీవ్ర రక్తస్రావం జరిగి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు వారి కుమారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు దేవరకొండ సీఐ నరసింహులు తెలిపారు.

## ఎస్సి వర్గీకరణ పోరాటంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు ఘన నివాళులు

**మాదిగ అమరవీరులకు నివాళులర్పిస్తున్న నాయకులు**



**ఆలేరు, మార్చి01(ప్రజాజ్యోతి):**ఆలేరు పట్టణ కేంద్రంలోని పిఆర్ గెస్ట్ గౌస్ లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా శనివారం మాదిగ అమరవీరుల చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తాటికాయల నరేందర్ మాదిగ మాట్లాడుతూ మాదిగ అమరుల త్యాగాలను జాతి ఎన్నడూ మర్చిపోదని, వర్గీకరణ చట్టాన్ని సాధించి మాదిగ అమరుల కు ఘన నివాళులు అర్పిస్తామని అన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని బలోపేతం చెయ్యాల్సిన బాధ్యత మాదిగ విద్యార్థుల మీద ఉందని గుర్తు చేశారు. మంద కృష్ణ మాదిగ నాయకత్వం లో ప్రజాస్వామిక పోరాటాలు చేసి పేద ప్రజల పక్షాన నిలబడాలని కోరారు. భవిష్యత్తులో ఎమ్మార్పీఎస్ స్వతంత్ర రాజకీయాలు చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాజకీయ న్యాయం, సామాజిక న్యాయం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సినియర్ నాయకులు తాటికాయల నరేందర్ మాదిగ, గుడేపు మధు మాదిగ,ఎం ఎస్ ఎఫ్ మండల నాయకులు, కందుల రమేశ్ మాదిగ, సంగి మైసయ్య మాదిగ, నగేష్ మాదిగ, కందుకూరి మహేందర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరా ప్రణాళిక సమావేశం

**పెన్ పహాడ్ మార్చి 01 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో విద్యుత్ అధికారులు గ్రామంలోని కరెంటు సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది,రానున్న వేసవిలో డిమాండ్ మేరకు విద్యుత్ సరఫరా ప్రణాళిక పై సమీక్ష సమావేశం నిర్వహించారు. వేసవిలో క్షణం కూడా విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని దుపహాడ్ 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ తనిఖీ నిర్వహించి మెరుగైన విద్యుత్ ఇవ్వాలనీ సూర్యాపేట జిల్లా స్పెషల్ ఆఫీసర్ చీఫ్ ఇంజనీర్ ఏ.కామేశ్ సిబ్బందిని ఆదేశించారు. విద్యుత్ సరఫరా నిత్యవసరం అంశాన్ని దృష్టిలో పెట్టుకొని నిరంతరం అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి అన్నారు. వేసవి ప్రణాళికపై అన్ని స్థాయిల్లో అధికారులు వెనువెంటనే సమావేశం నిర్వహించుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ధూపాడ్ గ్రామంలో రైతులతో మాట్లాడి సమస్యలను విద్యుత్ సమస్యలను సి ఈ తెలుసుకోవడం జరిగింది,ఈ కార్యక్రమములో సూర్యాపేట ఎస్ ఈ ఫ్రాంక్లిన్ ,డీ ఈ టెక్నికల్, ఏ ఈ లు పాల్గొన్నారు.



# ఉద్యోగాలు ఇప్పిస్తానని ఘరానా మోసం...

## - 26 లక్షలతో పరార్

**దేవరకొండ మార్చి 01(ప్రజా జ్యోతి )** నల్గొండ జిల్లా దేవరకొండ పట్టణంలో బిఎన్నార్ కాలనీలో గత ఐదు సంవత్సరాలుగా మాదన్న కృష్ణ అలియాస్ వేణుగోపాల్ రెడ్డి అనే వ్యక్తి ఉద్యోగరీత్యా ఓ ఇంట్లో కిరాయికి ఉంటున్నాడు. అయితే తాను ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్నానని ఒక అధికారిగా ఉంటున్నానని తాను తలుచుకుంటే ఏ ఉద్యోగం అయినా ఇప్పిస్తానని ఇద్దరు మహిళలను నమ్మించాడు. అనంతరం వారి నుండి మూడవత్ స్వాతి వద్ద 14 లక్షలు, షేక్ తబ్రిండ్ల వద్ద 12 లక్షలు తీసుకున్నాడు. కొన్ని సంవత్సరాలు గడుస్తుండగా ఇంకా ఉద్యోగం ఇప్పియడం లేదు. అనుమానంతో ఆ వ్యక్తి గురించి విచారించగా తాను 23 లక్షలతో పరారైనట్లు తెలిసింది. మోసపోయినట్లుగా భావించిన బాధితులు వెంటనే స్టేషన్లో ఫిర్యాదు చేయగా సిఐ నరసింహులు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లుగా తెలిపారు..

# పల్లెల్లో పారిశుధ్యం ..పడకేసింది







**తుంగతుర్తి, మార్చి 1, (ప్రజా జ్యోతి)**
సర్పంచ్ల పదవీకాలం ముగియడంతో ప్రస్తుతం గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. ఒక్కో అధికారికి రెండు, మూడు గ్రామాల బాధ్యతలు ఉండడంతో పర్యవేక్షణ ఇబ్బందికరంగా మారింది.గ్రామాల్లో ఏమైనా సమస్యలున్నా చెప్పుదామంటే అధికారులు అందుబాటులో ఉండడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీల్లో సమస్యలపై ప్రజాజ్యోతి పరిశీలనతుంగతుర్తి మండలంలో ప్రత్యేకాధికారుల పాలనలో పారిశుధ్యం అధ్వానంగా తయారైంది. గ్రామాల్లో సర్పంచ్ల పదవీ కాలం ముగిసినప్పటి నుంచి గ్రామాలను పట్టించుకున్న నాథుడే కరువయ్యాడు. గ్రామాల్లో ఎక్కడ చూసిన చెత్తాచెదారం పేరుకుపోయింది. పంచాయతీల్లో నిధులు లేకపోవడంతో ప్రత్యేకాధికారులు నామమాత్రంగా పని చేస్తున్నారు. గ్రామాల్లో వీధి దీపాలు చాలా రోజుల నుంచి వెలగడం లేదు. ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో గ్రామాల్లోని పరిస్థితి అధ్వానంగా తయారైందని ప్రజలు మండిపడుతున్నారు.

**కార్యదర్శుల పర్యవేక్షణ కరువు**

మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయ పరిసరాలతో పాటు పలు గ్రామాల్లో పారిశుధ్యం అధ్వానంగా మారింది. అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికులు ఉన్నప్పటికీ వారితో పని చేయించేవారు లేరు. సర్పంచులు లేక, ప్రత్యేకాధికారులు పట్టించుకోకపోవడంతో కార్యదర్శులు సైతం చూసి చూడనట్లు ఉండడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని గ్రామస్థులు అంటున్నారు. గ్రామాల్లో నెలల తరబడి మినరల్ వాటర్ ప్లాంట్లు పనిచేయకపోయినా ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రజల ఆరోపిస్తున్నారు.

**రోడ్లపైనే మురుగునీరు**

మండల కేంద్రంలోని సాక్షాత్తు ఎంపీడీవో కార్యాలయం చుట్టుప్రక్కల పారిశుధ్యం లోపించింది. రోడ్లపై మురుగు నీరు నిలిచి తీవ్ర దుర్వాసన వెదజల్లుతుండడంతో అటుగా వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గ్రామాల్లోని సమస్యలను ఎవరికి చెప్పాలో తెలియక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.దీంతో ప్రత్యేకాధికారులు గ్రామాలకు వెళ్లడంలో పర్యవేక్షణ లోపంతో గ్రామపంచాయితీ సిబ్బంది మురికి కాల్వల నుంచి తీసిన మట్టి, చెత్తాచెదారం ట్రాక్టర్ల ద్వారా తొలగించడం లేదనే విమర్శలు వస్తున్నాయి. పలు గ్రామాల్లోని కాలనీలో వీధి దీపాలు లేక ఇబ్బందిపడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయాన్ని గ్రామపంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టిచుకోవడం లేదని మండిపడుతున్నారు. డ్రైనేజీలు శుభ్రం చేయకపోవడంతో మురుగు నీరు నిలిచిపోయి దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. రోడ్లపై చెత్త పేరుకుపోవడమే కాకుండా ఇళ్ల చుట్టూ మురికి నీరు చేరి దుర్వాసన వెదజల్లుతోంది. ఇప్పటికైనా ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

